## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

చేవెళ్ల, ఏప్రిల్ 14 (ప్రజాదర్బార్): అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ నాయకులు పేర్కొన్నారు.మున్సిపాలిటీ పరిధిలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ సమానత్వం,న్యాయం,విద్య కోసం అంబేద్కర్ చేసిన వ బాల్ రెడ్డి, బందారు చంద్రశేఖర్ రెడ్డి, అల్లాడ అభిషేకర్ రెడ్డి, గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి, జయసింహ రెడ్డి, వడ్డే గణేష్, మహేశ్వర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రాకేష్, శ్రీనివాస్ రెడ్డి, అభిలాష్, యాదయ్య, భీమ్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, వెంకటేష్, అక్షయ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
# జిల్లా అనుబంధం
బుధవారం,ఏప్రిల్,15,2026 పేజీలు : 8


# రహదారి నిబంధనలను పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి :జిల్లా కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ :(ప్రజా దర్బార్) ఏప్రిల్ 14, 2026: రహదారి భద్రతా నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అరైవ్ అలైవ్ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్ పర్సన్ ఎండి. అహ్మద్, జిల్లా రవాణా అధికారి రామచందర్ లతో కలిసి హాజరై డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల ప్రకారం ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ప్రజలు చైతన్యవంతులైతే రోడ్డు భద్రత సాధ్యమని తెలిపారు. జిల్లాలో ప్రతి వాహనదారుడు రహదారి నిబంధనలను పాటించి రహదారి ప్రమాదాలు జరగకుండా సహకరించాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని కారణంగా అనేక ప్రమాదాలు జరిగి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నాయని తెలిపారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్, కార్ లో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, అతివేగంగా వాహనాలు నడపడం, రాంగ్ రూట్ లో వెళ్లడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం ప్రమాదానికి కారణాలు అవుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడపడం అతి ప్రమాదమని తెలిపారు. రహదారి ప్రమాదం జరిగినట్లయితే క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకోవాలని, ప్రాణదాతలుగా నిలవాలని తెలిపారు. గోల్డెన్ అవర్ లో వారిని ఆసుపత్రికి తరలిస్తే రహవీర్ పథకం ద్వారా 25 వేల రూపాయల నగదు పురస్కారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసిఫాబాద్ శాసనసభ్యులు



మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి సూత్రాలను పాటించాలని, సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని తెలిపారు. రహదారి నిబంధనలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించకుండా ప్రమాదాలు జరిగితే తలకు అయ్యే బలమైన గాయాలను వాటర్ మిలన్ లో ట్రయల్ చేసి ప్రదర్శించారు. అనంతరం రహదారి భద్రతపై అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజలు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన మహనీయుడు డా.బీ.ఆర్. అంబేద్కర్: జిల్లా కలెక్టర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాదర్బార్) : ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన మహనీయుడు డా.బీ.ఆర్. అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భారతరత్న డా.బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సీపీ సాధన రష్మీ పెరుమాళ్, ఏసీఎల్బీ అబ్దుల్ రహమాన్, డీఆర్‌ఓ నాగరాజమ్మ, ఆర్డీఓ సదానందం తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సభ వేదికపై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో మొదటగా ప్రజలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మూడవ వారంలో అరైవ్ - అలైవ్ లో భాగంగా రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గొప్ప నాయకుడిగా ఎదగడం ఒక్కరోజులో సాధ్యం కాదని, ఎన్నో కష్టాలను అధిగమిస్తూ క్రమశిక్షణతో ముందుకు సాగాల్సి ఉంటుందని పేర్కొన్నారు. బంగారం, ఇనుములతో నగలు, వస్తువులు తయారు చేయడంలో ఎంత కఠిన శ్రమ అవసరమో, అదే విధంగా మనం ఉత్తమ వ్యక్తులుగా ఎదగడానికి కృషి చేయాలని సూచించారు. అంబేద్కర్ సామాజికంగా, ఆర్థికంగా ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నప్పటికీ, తన సంకల్పంతో ఉన్నత స్థాయికి ఎదిగి కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. భారత రాజ్యాంగంలో పౌరులకు ఉన్నతమైన హక్కులను కల్పించి, అన్ని వర్గాల ప్రజలకు సమాన ఓటు హక్కు అందించి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన మహనీయుడు అని పేర్కొన్నారు. అందరికీ సమాన విద్య, ఆరోగ్య అవకాశాలు కల్పించినప్పుడు మాత్రమే రిజర్వేషన్ పై పునరాలోచించాలని, సమాజంలో వివక్ష తగ్గుతుందని అన్నారు. అంబేద్కర్ అనేక చట్టాలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించడంతో పాటు ఆర్థిక రంగంలో కూడా విశేష కృషి చేసి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపనలో ఆలోచనాత్మక మార్గదర్శకుడిగా నిలిచారని తెలిపారు. సమాన వేతన విధానానికి పునాది వేసిన మేధావి అని కొనియాడారు. ప్రపంచ మేధావులలో గుర్తింపు పొందిన అంబేద్కర్ మన దేశానికి చెందిన వ్యక్తి కావడం గర్వకారణమని పేర్కొంటూ, ఆయన జీవిత చరిత్రను తెలుసుకొని పోరాట స్ఫూర్తిని ఆచరణలో పెట్టి ప్రతి ఒక్కరూ సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని



కలెక్టర్ ఆకాంక్షించారు. సీపీ సాధన రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన మార్గాన్ని అనుసరించి సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు. ఆయన జీవితంలో ఉన్న మంచి విలువలను స్వీకరించి ప్రతి ఒక్కరూ సమాజ సేవలో ముందుండాలని సూచించారు. ఏసీఎల్బీ అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ అంబేద్కర్ జీవితంలో నుంచి ఓర్పు, పట్టుదల, బాధ్యత వంటి గుణాలను అలవరచుకోవాలని తెలిపారు. అనంతరం ఎస్సీ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థిని కళాంజలి ప్రార్థిని (లిటిల్ మిస్ ఇండియా రన్నర్-అప్)ను శాలువాతో సత్కరించారు. కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రోత్సాహకాలు అందజేశారు. అలాగే అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతులు, క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పి. రాములు, సాకీ ఆనంద్, కె. రవీందర్, బయ్యారం ఇస్తారి, లింగంపల్లి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, సంఘ నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల సాధనకే కట్టుబడి ముందుకు సాగాలి
# "అంబేద్కర్ చూపిన మార్గమే సమాజానికి దిశానిర్దేశం"



## తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి

రంగారెడ్డి ఏప్రిల్ 14(ప్రజాదర్బార్):–సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి మహత్తర విలువలను భారత రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు అందించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కేశంపేట్ మండలంలో ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటీసి తాం డ్ర విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ గారి సేవలను స్మరించుకున్నారు. అంబేద్కర్ కేవలం రాజ్యాంగ రూపకర్త మాత్రమే కాకుండా, సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం సాధించేందుకు జీవితాంతం పోరాడిన మహానుభావుడని విశాల రెడ్డి పేర్కొన్నారు. సమాన హక్కులు, సామాజిక న్యాయం, విద్యా అవకాశాలు అందరికీ చేరాలనే ఆయన సంకల్పం దేశ అభివృద్ధికి బలమైన పునాది అయిం దన్నారు.ప్రస్తుతం సమాజంలో ఇంకా ఉన్న అసమా నతలను తొలగించి, ప్రతి వ్యక్తికి సమాన అవకాశాలు కల్పించే దిశగా మనమంతా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్ల వుతుందని తెలిపారు. దేశ యువత అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలను తెలుసుకొని వాటిని తమ జీవితాల్లో అమలు చేసుకోవాలని సూచించారు. విద్య, చైతన్యం, సమానత్వం అనే మార్గంలో నడిస్తేనే సమాజంలో స్థిరమైన మార్పు సాధ్యమవుతుందని విశాల రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ స్ఫూర్తితో సమాజ సేవలో ముందుండాలని ప్రతిజ్ఞ చేశారు.

## తంగళ్ళపల్లిలో ఘనంగాఅంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



తంగళ్ళపల్లి, ఏప్రిల్ 14(ప్రజా దర్బార్):రాజన్న సిరి సిల్ల జిల్లా తంగాళపల్లి మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భం గా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబేద్కర్ చేసిన సేవలను, దేశానికి అందించిన రాజ్యాంగ హక్కులను గుర్తు చేస్తూ ఆయన ఆశయాలను ప్రజలకు వివరించారు. సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి సర్పంచ్ మోర లక్ష్మీ రాజ్యం, ఏఎంసీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు టోనీ, లింగాల భూపతి, రాపెల్లి ఆనందం, పెద్దూర్ తిరుపతి, చుక్క రాజశేఖర్, మునిగిల రాజు, భరత్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సాయిపేట్ గ్రామంలో 'అరైవ్ అండ్ అలైవ్' కార్యక్రమం నిర్వహణ

వట్పల్లి, ఏప్రిల్ 13 (ప్రజాదర్బార్): వట్పల్లి మండల పరిధిలోని సాయిపేట్ గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు 'అరైవ్ అండ్ అలైవ్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వట్పల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్.ఐ లవకుమార్ మరియు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్ ఆలూరి సంతోష ఆంజనేయులు, గ్రామ యువజన అధ్యక్షులు కొర్పోల్ విష్ణు సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, హెల్మెట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ లవకుమార్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రాణనష్టం తగ్గించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ యువత, పెద్దలు పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకున్నారు.




## తాడూర్ లో పోషణ మాసం వేడుకలు
# -- గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన

తంగళ్ళపల్లి, ఏప్రిల్ 14(ప్రజా దర్బార్):పోషణ భీ పఢాయి భీ కార్యక్రమంలో భాగంగా తాడూర్ గ్రామంలో పోషణ మాసాన్ని పురస్కరించుకొని పోషకాహార వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించడంతో పాటు చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్లు కొండికొప్పుల పద్మ, సరళ సమన్వయంతో నిర్వహించారు. సూపర్‌వైజర్ సౌజన్య, గ్రామ సర్పంచ్ రెడ్డిమల్ల సదానందం, ఉప సర్పంచ్ కోస్నీ శ్రీదర్ పాల్గొని పోషకాహారం అవసరాన్ని వివరించారు. గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉ ఒడేందుకు సమతుల్య ఆహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు లావణ్య, సి.ఏ రాణి, బొలగం కాత్యాయని, డీలర్ గుర్రం రేణుకా, తల్లిదండ్రులు, పిల్లలు, మదర్ కమిటీ సభ్యులు జ్యోత్స్న, తేజ, భవాని, రవళి, లావణ్య, అఖిత, ధనంజలి, పల్లవి, నర్సవ్వ, కళ్యాణి, శృతి, ఆసియ తదితరులు పాల్గొన్నారు. పోషణ మాసం కార్యక్రమాల ద్వారా గ్రామస్థుల్లో పోషకాహారంపై



అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

## పుల్కల్ మండల కేంద్రంలో ఘనంగా
# బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

పుల్కల్,ఏప్రిల్14(ప్రజాదర్బార్)పుల్కల్ మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135 వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి మరియు ముఖ్య అతిథిగా పుల్కల్ ఎస్సై నల్ల విశ్వజన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్సై నల్ల విశ్వజన్ మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం వల్లనే నేడు మనందరికీ సమాన హక్కులు లభిస్తున్నాయని కొనియాడారు. సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని, ప్రతి ఒక్కరూ అంబేద్కర్ గారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా గ్రామాల్లో యువత ఉన్నత చదువులు చదివి, బాబాసాహెబ్ కలలు గన్న సమసమాజ స్థాపన కోసం కృషి చేయాలని కోరారు.సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, ఆయన ఆశయాలను గ్రామ ప్రజల్లోకి తీసుకెళ్లడం మనందరి బాధ్యతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి,మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ చారి, మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్,ఉప సర్పంచ్ ప్రవీణ్, అంబేద్కర్ సంఘం సభ్యులు ఉదయ్ కుమార్, నారాయణ,తలారి ప్రవీణ్,పోచయ్య, మైనార్టీ నాయకులు సాజిత్,ఫక్రు,సలావుద్దీన్ వార్డ్ మెంబర్ మొహమ్మద్ అబిక్ పంచాయతీ ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ముత్తారంలో ఘనంగా
# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

ముత్తారం,ఏప్రిల్14(ప్రజాదర్బార్) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ముత్తారం మండల కేంద్రంలోని 4వ వార్డు సభ్యులు మేధారి శేఖర్(దళిత నాయకుడు)ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం పాలాభిషేకం,కేక్ కటింగ్ నిర్వహించారు.గ్రామంలో భారీ ర్యాలీ చేపట్టి అంబేద్కర్ ఆశయాలను ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యువకులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్ రావు, మాజీ జడ్పీటీసీ జగన్ మోహన్ రావు,మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా,సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన మహా నేతగా కొనియాడారు.సమానత్వం,హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన చూపిన దారిని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్ రావు,మాజీ జడ్పీటీసీ నాగినేని జగన్మోహన్ రావు,ఉపసర్పంచ్ అమ్ము రజిత-శ్రీనివాస,బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అలువోజు రవీందర్,కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్,మాజీ సర్పంచ్ తాటిపాముల వకులారాణి-శంకర్,బీసీ సెల్ అధ్యక్షుడు చల్ల సమ్మయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు,ఎస్సీ ఆల్ కమిటీ సభ్యులు మంథని సుధాకర్,ఇనుముల కుమార్,బేధ సంపత్,రామిళ్ళ శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.





## పేరేపల్లి లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు...



కారేపల్లి, ప్రజాదర్బార్ ఎప్రిల్ 14సింగరేణి మండలం లోని పేరేపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ లో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సర్పంచ్ బానోతు పద్మావతి వీరభద్రం, సెక్రెటరీ వెంపటి సురేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ పటానికి పూలమాలవేసి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి దామల్ల వెంకన్న ఆధ్వర్యంలో పూలమాలవేసి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ మల్లెల పావని,నాగేశ్వ రరావు, కందుల ప్రసాద్, దామల్ల సత్యనారాయణ, ఉద్యమకారుడు ఎం రాషాద్ ఖాన్, వార్డ్ మెబర్ బొల్లా రమేష్,దామల్ల రామయ్య,రాయల శ్రీను, అంగన్వాడీ టీచర్స్ దేగమంభ,సీత, రమాదేవి,మరియు పంచాయతి సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కి ధన్యవాదాలు తెలిపిన పేరుపల్లి గ్రామస్తులు...

కారేపల్లి, ప్రజాదర్బార్ ఎప్రిల్ 14సింగరేణి మండలంలోని పేరేపల్లి గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయితీ సర్పంచ్ బాణోత్ పద్మావతి వీరభద్రు ఆధ్వర్యంలో నూతన చేతి బోరు వేయించారు. ఈ ఈ సందర్భంగా పేరేపల్లి గ్రామ ప్రజలు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘు రాంరెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి నిధుల నుండి పేరుపల్లి గ్రామానికి మంజూరు చేసిన హ్యాండ్ బోర్ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోత్ పద్మావతి కొబ్బరికాయ కొట్టి బోర్ పనులను ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు చేసిన వినతిని పరిగణించిన ఎంపీ ఈ హ్యాండ్ బోర్ను మంజూరు చేసారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,అజ్మీర కవిత,గుంపెన పల్లి మమత,బానోత్ వీరభద్రు ,ఎండి మౌలాలి,గ్రామ పెద్దలు , వివిధ పార్టీ నాయకులు,రావూరి శ్రీనివాస రావు, వెములూరి కోటాచారి, మల్లెల నాగేశ్వర రావు,పులకాని సత్తి రెడ్డి, మద్యానపు శ్రీను, కెలోత్ శ్రీను,కంచర్ల శ్రీనివాస రెడ్డి, వేడ వెంకన్న, బుడిగ సత్యనారాయణ, బుడిగ రామయ్య, నల్లమోతు కోటేశ్వరరావు, వేంస్త్రీ శ్రీను, గణపరపు లక్ష్మీనారాయణ, ఉప్పుగల్ల శ్రీను,బండారి నాగేశ్వరరావు, మద్యానపు సుధాకర్, పెద్దిరాజు ఫణి, పత్తెం నవీన్, మద్యానపు వెంకటేశ్వర్లు, తేనే వీరయ్య, తెలగొర్ల బద్రి,రాయల శ్రీను,రిషి,పాషా, జాని,సిరికొండ యాకూబ్, పప్పుల శేఖర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయిలో అవార్డును అందుకున్న దేవరకద్ర విద్యార్థిని నిత్య..

దేవరకద్ర ఏప్రిల్ 14 ప్రజా దర్బార్ రాష్ట్రస్థాయిలో దేవరకద్ర విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో అవార్డును గెలుచుకుంది. దేవరకద్ర పట్టణానికి చెందిన జర్నలిస్టు సంఘం గౌరవ అధ్యక్షులు రమేష్ చారి, మాధురి దంపతుల కూతురు వి నిత్య మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో సంస్కార్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నది. విద్యార్థి నిత్య రాష్ట్రస్థాయిలో ఈ అభ్యాస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరచడంతో రాష్ట్రస్థాయిలో రెండవ బహుమతిని ఉపాధ్యాయులతో కలిసి హైదరాబాదులో మంగళవారం అవార్డును అందుకుంది. విద్యార్థి ఉత్తమ బహుమతి సాధించడంతో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు.




## అగ్ని ప్రమాదాల నివారణ కరపత్రాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ రమేష్

అశ్వారావుపేట ఏప్రిల్ 14 ప్రజాదర్బార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా అగ్ని ప్రమాదాల అవగాహన కార్యక్రమాల కరపత్రాన్ని మున్సిపల్ చైర్పర్సన్ జూపల్లి శశికళ రమేష్ మంగళవారం స్థానిక ఫైర్ స్టేషన్ కార్యాలయం నందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, గృహాలు, వాణిజ్య సంస్థల్లో నిర్లక్ష్యం కారణంగా అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. గ్యాస్ సిలిండర్లు, విద్యుత్ పరికరాల వినియోగంలో జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించాలని ఆమె కోరారు. ప్రజల్లో భద్రతపై అవగాహన పెంచడం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ అధికారి షేక్ సైదులు,మరియు ఫైర్ సిబ్బంది. కాంగ్రెస్ నాయకులు తాడేపల్లి రవి, విజయబాబు, ఫణి ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు రమేష్ ,సత్యప్రసాద్ తదితరులు పాల్గొని అగ్ని ప్రమాదాల నివారణ కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేసి అగ్ని ప్రమాదాలు జరిగేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.



# ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల రాజ్యాధికార సాధన తోనే భారతదేశ పురోగతి చెందుతది

## ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడా ఐలయ్య గౌడ్,

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్,14: జగద్గిరిగుట్ట రోడా మేస్త్రి నగర్ డివిజన్ మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకురాలు గూడా వరమ్మ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడఐలయ్య గౌడ్ పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలని భారత రాజ్యాంగం నిర్మించి అందించిన భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అని అన్నారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు రాజ్యాధికారం సాధన తోనే సామాజిక న్యాయం సమసమాజ స్థాపన



ఏర్పడుతుందని అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బుధాల అమర్ బాబు సర్వ మానవ హక్కుల సంఘం జాతీయ అధ్యక్షుడు రాజు సామాజిక కార్యకర్త రవిశంకర్ రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్ నేషనల్ దళిత సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షులు బి ఆనంద్ బాబు మహిళా నాయకులు సత్యలక్ష్మి జ్యోతి సులోచన జయమ్మ సిహెచ్ లక్ష్మి సుశీల తదితరులు పాల్గొన్నారు,

# అంబేద్కర్ ప్రపంచానికే మార్గదర్శి...

## - సుల్తానాబాద్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు.



సుల్తానాబాద్, ఏప్రిల్ –14(ప్రజా ధర్బార్) :అంబేద్కర్ ప్రపంచానికే మార్గదర్శి అని ప్రభుత్వ విప్ విజయరమణ రావు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించి అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకను ఘనంగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ.అలాగే సుల్తానాబాద్ పట్టణం లోని కోర్ట్, పూసాల రోడ్డు లో గల బీజేపీ కార్యాలయం లో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్,తహసీల్దార్ బషీరొద్దిన్, మున్సిపల్ కమీషనర్ రమేష్,మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, కౌన్సిలర్లు,పోలీస్ సిబ్బంది,పలు గ్రామాల సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు,అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

# పటాన్ చెరులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## - బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్..- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు, ఏప్రిల్ 14, (ప్రజాదర్బార్): దేశంలోని బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు సాధించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని.. మంగళవారం పటాన్ చెరు పట్టణంలోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి, బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అసమానతలు రూపుమాపి అందరికీ సమ న్యాయం అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. చిన్న రాష్ట్రాల ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, మాజీ కార్పొరేటర్లు సపాన దేవ్, మెట్టు కుమార్ యాదవ్, నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, విజయ్ కుమార్, రుద్రారం శంకర్, వెంకటేష్, నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, అశోక్, అఫ్జల్, శ్రీరాములు, పృథ్వీరాజ్ వివిధ దళిత సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

ముత్తారం,ఏప్రిల్14(ప్రజాదర్బార్)ముత్తారం మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొండ్ల బాలాజీ మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ాసమానత్వం,సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కాలని పాదయాత్ర'

చండూరు, ఏప్రిల్ 14:( ప్రజా దర్బార్) మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కాలని ఆకాంక్షిస్తూ , ఆయన వీరాభిమాని, నాంపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన లింగస్వామి చేపట్టిన పాదయాత్ర ఉత్సాహంగా కొనసాగుతోంది. ముష్టిపల్లి గ్రామం నుండి నల్గొండ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన చెరువుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర దేవస్థానం వరకు ఈ యాత్ర సాగుతోంది.లింగస్వామి చేపట్టిన ఈ పాదయాత్ర చండూరు మండల కేంద్రానికి చేరుకున్న యాత్రకు స్థానిక మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న ఘన స్వాగతం పలికి, తన సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాజగోపాల్ రెడ్డి సేవలను గుర్తించి అధిష్టానం ఆయనకు తగిన గుర్తింపు ఇవ్వాలని ఆకాంక్షించారు.రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇచ్చేలా కాంగ్రెస్ అధిష్టానం మనసు మారాలని కోరుతూ.. లింగస్వామి చెరువుగట్టు గుట్టపైకి మోకాళ్ల ద్వారా వెళ్లి స్వామివారిని దర్శించుకోనున్నారు. తన నాయకుడిపై ఉన్న అచంచలమైన అభిమానంతో ఆయన



ఈ కఠినమైన మొక్కును చెల్లించుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో లతీఫ్ పాషా, సరికొండ వెంకన్న, మహమ్మద్ జానీ, యాదగిరి మరియు పలువురు మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కాలని నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన అనుచరులు, అభిమానులు ఇలాంటి వినూత్న కార్యక్రమాలతో తమ మద్దతును తెలుపుతున్నారు.

# సి ఐ టి యూ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

కారేపల్లి, ప్రజాదర్బార్ ఎప్రిల్ 14:భారత రాజ్యాంగంలో అన్ని వర్గాలకు, సామాజిక తరగతులకు సమాన అవకాశాలు కల్పించి సమానత్వాన్ని సాధించాలని పెట్టుబడిదారీ వ్యవస్థ నుండి సామ్యవాద వ్యవస్థ లక్ష్యంగా పెట్టుకుంటే అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చి కార్మికులు,వ్యవసాయ కార్మికులు, రైతులు కు ఇచ్చిన హక్కులను,చట్టాలను కాలరాచే విధంగా వ్యవహరిస్తున్నదని కే నరేంద్ర విమర్శించారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి ని మంగళవారం సి ఐ టి యూ సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కన్వీనర్ కే నరేంద్ర మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో అన్ని వర్గాలకు, సామాజిక తరగతులకు సమాన అవకాశాలు కల్పించి సమానత్వాన్ని సాధించాలని పెట్టుబడిదారీ వ్యవస్థ నుండి సామ్యవాద వ్యవస్థ లక్ష్యంగా పెట్టుకుంటే అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చి కార్మికులు,వ్యవసాయ కార్మికులు, రైతులు కు ఇచ్చిన హక్కులను,చట్టాలను కాలరాచే విధంగా వ్యవహరిస్తున్నదని కే నరేంద్ర విమర్శించారు.ఇందులో భాగంగానే గత వందల సంవత్సరాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులను మోసం చేసిందని ఇది పని గంటలపై, సంఘం పెట్టుకోవడం, నిరసన తెలియజేయడం, సమ్మె చేయడం వంటి అంశాలపై ప్రభావం చూపుతుందని కంపెనీ యజమానులకు కార్మికులను నిలువునా దోపిడీ చేసుకునే హక్కు ఇచ్చినట్టుగా ఉందని ఇది ఎర్రకోట సాక్షిగా సంపద సృష్టించేది కార్మికులు కాదు కార్పొరేట్లే అని మోదీ చెప్పినట్లుగా కార్పొరేట్ ప్రభుత్వమని కే నరేంద్ర తెలిపారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి జి రామ్ జి బిల్లు తెచ్చారని అందులో రాముడే ఉండో, గాడ్సేనే ఉండో తెచ్చిన వారికే తెలియాలని గత చట్టం కంటే ఈ చట్టం గ్రామీణ ఉపాధి అవకాశాలు దెబ్బతీసి వెన్ను విరుస్తుందని విమర్శించారు. ట్రంప్ తో కుదుర్చుకున్న ట్రేడ్ డీల్ భారత వ్యవసాయాన్ని దెబ్బతీయటమే కాకుండా గతంలో తెచ్చిన నల్ల చట్టాలను చాప కింద నీరులా అమలు చేస్తున్నారని అందులో భాగంగానే రైతులకు క్షమాపణ చెబుతూ చెప్పిన కనీస మద్దతు ధర చట్టాన్ని ఇంతవరకు పార్లమెంటులో చేయలేదని ఇది కచ్చితంగా కార్మిక కర్షక



వ్యతిరేక ప్రభుత్వమని వీటికి వ్యతిరేకంగా పోరాడి హక్కులను చట్టాలను సాధించుకోవాలని కే నరేంద్ర పిలుపునిచ్చారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ జయంతిలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి శనగ రాంబాబు, మధ్యాహ్న భోజనం యూనియన్ మండల కార్యదర్శి స్వరూప, గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు ఆధర్ల గౌతం, యాదగిరి, పాలిక తిరపయ్య, ఆదర్ల శీను, అచ్చయ్య తదితర కార్మికుల పాల్గొ న్నారు.

# మందగూడలో బావుల పూడిక తీత



తిర్యాణి, ప్రజా దర్బార్ 14:గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధి చేసి, రైతుల జీవనోపాధిని బలోపేతం చేయడమే సుజల ప్రాజెక్ట్ ముఖ్య లక్ష్యమని వాసన్ సంస్థ ప్రాజెక్టు అసోసియేట్ రాజశేఖర్ అన్నారు. తిర్యాణి మండలంలోని మందగూడ గ్రామంలో ఎల్ఐసి--హెచ్ఎఫ్ఎల్ సుజల ప్రాజెక్ట్ కింద సాగునీటి బావుల పూడిక తీత కార్యక్రమాన్ని వాస్సన్ సంస్థ ప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూడికతో నిండిపోయిన బావులను శుభ్రపరచడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, భూగర్భ జలాలు మెరుగుపడతాయని, రైతులకు నిరంతర సాగునీరు అందాలంటే వర్షపు నీటి సంరక్షణ, చెక్‌డ్యామ్‌లు, ఫార్మ్‌పాండ్లు, భూసంరక్షణ పనులు కీలకమని, తిర్యాణి బ్లాక్‌లో వాసన్ సంస్థ ఈ చర్యలను మరింత వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. మందగూడ గ్రామంలో చేపట్టిన బావుల పూడిక తీత కార్యక్రమం రైతులకు ఎంతో మేలు చేయనుందంటూ స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వాసన్ సంస్థ ప్రాజెక్టు అసోసియేట్ లు మారుతీ, ప్రమీల, మందగూడ సర్పంచ్ తుంరం గోపాల్, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

## పుల్కల్ మండల కేంద్రంలో

# ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

పుల్కల్, ఏప్రిల్ 14(ప్రజాదర్బార్) పుల్కల్ మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్135 వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి మరియు ముఖ్య అతిథిగా పుల్కల్ ఎస్సై నల్ల విశ్వజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై నల్ల విశ్వజన్ మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం వల్లనే నేడు మనందరికీ సమాన హక్కులు లభిస్తున్నాయని కొనియాడారు. సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని, ప్రతి ఒక్కరూ అంబేద్కర్ గారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా గ్రామాల్లో యువత ఉన్నత చదువులు చదివి, బాబాసాహెబ్ కలలు గన్న సమసమాజ స్థాపన



కోసం కృషి చేయాలని కోరారు. సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, ఆయన ఆశయాలను గ్రామ ప్రజల్లోకి తీసుకెళ్లడం మనందరి బాధ్యతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ చారి, మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్,ఉప సర్పంచ్ ప్రవీణ్, అంబేద్కర్ సంఘం సభ్యులు ఉదయ్ కుమార్, నారాయణ,తలారి ప్రవీణ్,పోచయ్య, మైనార్టీ నాయకులు సాజిత్,ఫక్రు,సలావుద్దీన్ వార్డ్ మెంబర్ మొహమ్మద్ అబిక్ పంచాయతీ ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్లవాయిలో ఘనంగా అంబేద్కర్ జయంతి

జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, ఏప్రిల్ 14:మండలంలోని మార్లవాయి గ్రామంలో మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కనక ప్రతిభ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు కల్పించే గొప్ప పునాదని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. విద్య, సామాజిక, ఆర్థిక రంగాల్లో బడుగు బలహీన వర్గాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన చూపిన మార్గం ఆదర్శప్రాయమని తెలిపారు. సమానత్వం,న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆత్రం రాజేశ్వర్, వార్డు సభ్యులు రాజు,భరత్, సర్జబాయి,పుల్లబాయి,పార్వత బాయి, ద్రౌవంతి, గ్రామ దేవారి కనక గణపత్, పేసా గ్రామ కో–ఆర్డినేటర్ కనక యాదవ్ రావ్, మాజీ సర్పంచ్ కనక కొద్దు, ఉపాధ్యాయులు కనక సోనే రావ్,కనక వెంకటేశ్వర్, అంగన్వాడీ టీచర్లు కొడప నెత్తు బాయి,ఆశ వర్కర్ ఆడ చంద్రకళ,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంతో సమానత్వం సాధ్యం: పెద్దోళ్ల ప్రభాకర్

చేవెళ్ల, ఏప్రిల్ 14 (ప్రజాదర్బార్): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా చేసిన అపూర్వ సేవలు చిరస్మరణీయమని బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. రాజ్యాంగ సభ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా ఆయన దేశానికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే మూల సూత్రాలను అందించారని పేర్కొన్నారు.మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పెద్దోళ్ల ప్రభాకర్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచంలోనే అతి ప్రగతిశీలమైనదిగా ప్రశంసలు పొందుతోందని తెలిపారు. ఎన్ని సవరణలు చేసినా రాజ్యాంగం మూల సూత్రాలు మారలేదని అన్నారు.



ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు రిజర్వేషన్లు, సమాన అవకాశాలు ఈ రాజ్యాంగం ద్వారానే సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించగా మాజీ ఎంపీపీ మల్గారి విజయ్ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు సువర్ణ చందు, దూత మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి, మంగమ్మ మల్లేష్, నాయకులు జంగారెడ్డి, అనంత్ రెడ్డి, శంకరయ్య, తలారి యాదయ్య, చాకలి కృష్ణ, సిద్ధి బాలకృష్ణ, పెద్దోళ్ల గోపాల్, జావేద్, ఎల్లయ్య, బ్యాగరి సత్తయ్య, రామ్ ప్రసాద్, ఉపేందర్ రెడ్డి, అత్తిలి భాస్కర్ రెడ్డి, మహేందర్, సోషల్ మీడియా ఇంచార్జ్ రవికుమార్, గుత్తి మల్లేష్, ఒగ్గు సురేష్, మద్దెల నాని, ఆసిఫ్, సాయి, మజార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం రమణీయం చీర్యాల లక్ష్మీనరసింహుని కళ్యాణం

కీసర ఏప్రిల్ 14 ప్రజా దర్బార్:చీర్యాల శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి అష్టాదశ (18వ) వార్షిక బ్రహ్మోత్సవాలు ఆలయంలో వైభవంగా నిర్వహిస్తున్నారు.మంగళవారం బ్రహ్మోత్సవాల రెండవ రోజు యాదాద్రి ప్రధానార్చకులు నల్లం దిగులు నృసింహ చార్యులు ఆధ్వర్యంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ చేతుల మీదుగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవంవేద పండితుల మంత్రోచ్చారణ మధ్య ఘనంగా జరిగాయి.

స్వామి వారి తిరుకళ్యాణ సేవలో పాల్గొన్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్,తెలంగాణ రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ విద్యుత్ శాఖ నవీన్ మిట్టల్ ఐఏఎస్,వీరికి ఆలయ ఫౌండర్ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ వేదపండితులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి శేష వస్త్రాలు,తీర్థప్రసాదాలతో ఘనంగా ఆశీర్వచనం అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు కళ్యాణ మహోత్సవవన్నీ తిలకించి ఆనంద పరవశితుల య్యారు.కల్యాణం వీక్షించిన భక్తుల కోసంశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త శ్రీహరి,తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి



ఆసిఫాబాద్ :(ప్రజాదర్బార్)ఏప్రిల్ 14:2026 ఆసిఫాబాద్ స్థానిక అంబేద్కర్ చౌక్ లో జిల్లా కలెక్టర్ కె .హరిత మరియు ఎమ్మెల్యే కోవ లక్ష్మి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ తో ఎమ్మెల్యే కోవ లక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు వివిధ పార్టీ ప్రజా ప్రతినిధులు, సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో అగ్నిమాపక వారోత్సవాల

# పోస్టర్ ఆవిష్కరణ:సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట



భద్రాచలం ఆర్సి .14 ఏప్రిల్ 2026 ప్రజా దర్బార్ ప్రతినిధి. మంగళవారం భద్రాచలంలో అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా పోస్టర్లను ఆవిష్కరించిన సబ్ కలెక్టర్ మృణల్ శ్రేష్ట మాట్లాడుతు మారుమూల గ్రామాలు మరియు పట్టణ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు వహిస్తే ఎటువంటి ఆస్తి నష్టం కానీ ప్రాణ నష్టం కానీ సంభవించకుండా సురక్షితంగా ఉండవచ్చునని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అన్నారు. మంగళవారం నాడు తన ఛాంబర్ లో దేశవ్యాప్తంగా నేటి నుండి (ఏప్రిల్ 14) 20వ తేదీ వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని వారోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను అగ్నిమాపక సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోటల్స్, హాస్పిటల్, పాఠశాలలు, పల్లె ప్రాంతాలలో గడ్డివాముల దగ్గర, తాటాకు ఇండ్లలో, వంట ఇంట్లో అజాగ్రత్త వలన వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అగ్ని ప్రమాదాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ వారోత్సవాలు దోహదపడతాయని పేర్కొన్నారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది ప్రాణాలకు తెగించి సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. వారోత్సవాలు సందర్భంగా పలు ప్రముఖ కూడల్లలో మరియు పల్లె ప్రాంతాలలోని సంతలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు ప్రత్యేకంగా ప్రాక్టికల్ గా తెలియజేయాలని అలాగే అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరంగా అర్థమయ్యే రీతిలో తెలపాలని అన్నారు. ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని అగ్ని ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. వారోత్సవాల్లో భాగంగా వారం రోజులపాటు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణపై ప్రదర్శనలు, అవగాహన సదస్సులు అగ్నిమాపక శాఖ వారు నిర్వహిస్తారని ప్రజలు ఆ ప్రదర్శనలను తిలకించి అగ్ని ప్రమాదం జరిగిన సందర్భంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం అగ్నిమాపక కేంద్రం ఇన్చార్జి ఫైర్ ఆఫీసర్ ఎండి.సాధిక్ అగ్నిమాపక సిబ్బంది రమేష్ , కుమార్, వెంకట్రామిరెడ్డి, హరీష్, ప్రకాష్ , నవీన్ , కిరణ్ తదితరులు పాల్గొన్నారు–

## బోథ్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...

బోథ్, ప్రజాదర్బార్ ఏప్రిల్ 14: రాజ్యాంగ రచయిత, భారత రత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బోథ్ పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రోడ్డు భద్రతా నిబంధనలను పాటించాలనే ఉద్దేశంతో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, ప్రపంచ మేధావి డా. బాబా సాహెబ్ అంబెద్కర్ భారతదేశంలో పుట్టడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించిన మహనీయుడిగా అంబేద్కర్ ని కొనియాడారు. అలాగే అంబేద్కర్ 32 డిగ్రీలు సాధించి విద్యకు ఎంత ప్రాధాన్యత ఇచ్చారో గుర్తుచేస్తూ, విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకుని కష్టపడి చదవాలని పిలుపునిచ్చారు. "అంబేద్కర్ అందరివాడు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కలెక్టరేట్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## అంబేద్కర్ కలలను నిజం చేసే శక్తి కాంగ్రెస్‌కే వుంది:ఆత్రం సుగుణక్క



ఆసిఫాబాద్ :(ప్రజాదర్బార్)ఆసిఫాబాద్: జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పాల్గొన్నారు. జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ..సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత అంబేద్కర్ ఆశయాలను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేసే దిశగా కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, వారికి విద్య, ఉపాధి, గౌరవ జీవనం కల్పించడంలో ప్రభుత్వం ముందంజలో ఉందని పేర్కొన్నారు. అంబేద్కర్ కలల భారతాన్ని సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు,కుల సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

కోదాడ,ఏప్రిల్ 14(ప్రజాదర్బార్): భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను కోదాడ పట్టణంలోని కె.ఆర్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించిన అనంతరం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఆర్. పిచ్చిరెడ్డి మాట్లాడుతూ అంటరానితన నిర్మూలన కోసం, ప్రతి ఒక్కరికి చదువు అందుబాటులో ఉన్నప్పుడే సమాజం అభివృద్ధిలో ముందుకెళుతుందని, అందుకే అందరూ చదువుకోవాలని ఆయన ఆకాంక్షించారని అన్నారు. బహుజనులు విజ్ఞానంతో పాటు ఆర్థికంగా బలపడినప్పుడే అసమానతలు దూరమవుతాయని ఆయన ఆకాంక్షించారని, ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల నుండి అనేక డిగ్రీలను పొంది భారతదేశానికి గౌరవాన్ని తీసుకొచ్చారని,



న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, ఉపన్యాసకునిగా ఆయన సేవలు అమోఘమని, అందరూ వారిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు వేముల వెంకటేశ్వర్లు,అసిస్టెంట్ ప్రొఫెసర్ గుణగంటి సైదులు, చరిత్ర ఉపన్యాసకులు రేపాకుల గురవయ్య,వి.బల భీమరావు, కోటియా నాయక్, సురేష్ , రాజు, ఎస్.టి.గర్ల్స్ హాస్టల్ వార్డెన్ పద్మ, డి. ఎస్. రావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న రూపనార్ రమేష్



ఆసిఫాబాద్ :(ప్రజాదర్బార్) ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోభారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రూపనార్ రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని,సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీ యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రైతు అధ్యక్షులు మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మారుతి పటేల్ గారు, బీసీ సంక్షేమ సంఘం ఆసిఫాబాద్ డివిజన్ యువజన సంఘం అధ్యక్షులు బొట్టుపల్లి ప్రశాంత్, అఖిలభారత మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగోసే శంకర్, ఆసిఫాబాద్ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఇగూరపు సంతోష్,జాప్రతినిధులు, అధికారులు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

నడిగూడెం, ప్రజాదర్బార్; భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల వారికి అవకాశాలు కల్పించిన గొప్ప మహానీయులు మన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుధీర్ అన్నారు. మంగళవారం నడిగూడెం మండల వ్యాప్తంగా వాడవాడల అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో ఎంఈ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ కుల మతాలకతీతంగా దేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించారని, మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కూడా అంబేద్కర్ అని తెలిపారు.అంబేద్కర్ ఆశయ సాధన కోసం దేశ ప్రజలందరూ పనిచేయాలని కోరారు. అనంతరం జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్, తహసిల్దార్ సోమపంగు సూరయ్య,యస్ ఐ అజయ్ కుమార్,ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, ఎమ్మార్పీఎస్




మండల అధ్యక్షులు,మొలుగూరి సైదులు మాదిగ,ఎంఈఎస్ నాయకులు గంటపంగు నాగరాజు, వార్డు సభ్యులు దున్న లింగయ్య,దున్న మనీషా ప్రదీప్,పోలే బోయిన విజయ నాగరాజు,మామిడి రామకృష్ణ,గుండు మహేంద్ర ప్రసాద్, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవబత్తిని రమేష్ ప్రసాద్,బాణాల నాగరాజు,ఆదిమల్ల సురేష్ కుమార్,గుండు విజయ రామారావు, కాసాని శివకృష్ణ, హైమద్, సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు లావూరి బాలాజీ, దున్నా వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ డాక్టర్ పేరెల్లి కోటి,మాజీ సర్పంచులు దున్నా సుధాకర్,పాత కోట్ల నాగేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ కొరట శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు బోనగిరి ఉపేందర్,షేక్ జలీల్, బీఎస్పీ నాయకులు మాతంగి ఏసుబాబు, సీనియర్ పాత్రికేయులు మొలుగూరి గోపి,నిర్వాహకులు దున్న అభిమన్యు,పందిటి నవీన్ కుమార్,టిడిపి నాయకులు భూరుగడ్డ థామస్, దేవరంగుల వీరన్న,ఎమ్మార్పీఎస్ నాయకులు దున్న అర్జున్,గంటేపంగు నాగార్జున,దున్న ప్రమోద్,గంటేపంగు నాగరాజు,దున్నా వంశీ, దున్నా రాజా,ఎంఎస్ఎఫ్ నాయకులు వేపూరి రిక్కి,ఎంవీఎఫ్ నాయకులు అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

పాలకవీడు, ప్రజాదర్బార్, ఏప్రిల్ :14 భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను మంగళవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ముఖ్య అతిధులుగా విచ్చేసిన తహసీల్దార్ కమలాకర్ అంబేద్కర్ కు పూలమాల వేసి నివాళుఅర్పించారు ఈ సందర్బంగా తహసీల్దార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను పొందడంతో పాటు ప్రతీ ఒక్కరూ తమ భాధ్యతలను కూడా గుర్తించాలన్నారు. అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివన్నారు.చూపిన బాటలో ప్రతీ ఒక్కరూ నడవాల్సిన అవసరముం దన్నారు.ఈ కార్యక్రమంలో పాలకవీడు సర్పంచ్ సుజాత, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంజిరెడ్డి, సిపిఎం మండల పార్టీ కార్యదర్శి అనంతప్రకాష్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు నరి నాయక్, వార్డు మెంబెర్ జానీ, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు నాగరాజు, సోమయ్య, కమలహాసన్ చంటి హనుమంత్, పాలుగోన్నారు.



## చెల్లూర్ లో ఘనంగా అంబేడ్కర్ 135 వ జయంతి వేడుకలు.

భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఏప్రిల్ 14. గణపురం మండలం, చెల్పూర్ గ్రామంలో భారత రత్న బాబా సాహెబ్ డా'బీఆర్. అంబేద్కర్ 135 జయంతి వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కావటి రజిత రవీందర్ దంపతులు వీరయ్యపల్లి మరియు చెల్పూర్ లోని డా'బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకి పూల మాలలు వేసి కేక్ కట్ చేసారు. అనంతరం బాబా సాహెబ్ అంబేడ్కర్ ఈ దేశానికి చేసిన సేవలని కొనియాడారు ముఖ్యం గా మహిళల కోసం తన మంత్రి పదవి నే త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు అని రాజ్యాంగం కనుక అంబేడ్కర్ రాయకుంటే ఇంకా ఈ దేశం లో అంటరాని తనం, కుల, మత కొట్లాటలు ఉండేవని, ఈ దేశం లో ఎస్సి, ఎస్టీ, బీసీ లకి రిజర్వేషన్లని కల్పించిన మహానుభావుడని కొనియాడారు గ్రామస్తులు అంత కుల మత వర్గ బేధాలు లేకుండా సమానత్వంతో ముందుకి వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ముక్కెర హేమంత్,ఉపసర్పంచ్ పొనగంటి మలహల్ రావు,మాజీ సర్పంచ్ కొత్త పద్మ వెంకటేశ్వర్లు, వార్డ్ సభ్యులు మొగులోజ్ లావణ్య రవీందర్, తీగల శ్రీకాంత్, పొనగంటి మౌనిక ధర్మేందర్, బోడ రాజేందర్, ఎండి.రజియా, ఎండి. అంజద్, అల్లూరి సారయ్య, వర్తక సంఘం అధ్యక్షులు పుట్టపాక కిరణ్, శ్రీ మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు దుంప నర్సయ్య, వీణవంక శ్రీనివాస్, గుజ్జం రాములు నారమల్ల పావని శంకర్, దారకొండ శంకర్, దారకొండ నాగరాజ్, పొనగంటి సతీష్, నక్క రాజశేఖర్, జకినపెల్లి శ్రీకాంత్,పెరుక మనోహర్,అడుప రాజు, చాగర్ల కళ్యాణ్, అల్లూరి రవీందర్, అల్లూరి సంపత్, అల్లూరి శ్రీనివాస్,అల్లూరి రాజశేఖర్,కోలా రవీందర్, అల్లూరి రాజు, పొనగంటి రత్నాకర్, పొనగంటి మొగిలి, అల్లూరి పెద్ద మొగిలి, అల్లూరి సదయ్య, అల్లూరి వినయ్, అల్లూరి శ్రీధర్, అల్లూరి విష్ణు,అల్లూరి సాయి సిద్ధు, బీరెల్లి సురేష్, కుమ్మరి రాజయ్య, బీరెల్లి రాజు,బీరెల్లి రవీందర్, దుప్పటి ప్రవీణ్, పొనగంటి రాజేష్, దూడపాక విక్రమ్, దూడపాక రాజేష్, అల్లూరి వినయ్,గుండారపు సాయి ద సాయి, చెన్నూరి వెంకట రమణ,పొనగంటి రాకేష్, చెన్నూరి రాజుకుమార్, చెన్నూరి రోహిత్, పైడిమల్ల కళ్యాణ్, పక్కల క్రాంతి,అంగిడి గణేష్, పక్కల వినయ్, హుస్సేన్, హాసిన్,పొనగంటి కరుణాకర్, పెరుక కుమార స్వామి, పెరుక రాజ్ కుమార్, పెరుక సారంగపాణి, మిట్టపెల్లి గణేష్,ఆముదల సతీష్, ఓనపాకల రాజేంద్రప్రసాద్, దొడ్డె బాబు, దొడ్డె ప్రశాంత్, దొడ్డె రఘు, దొడ్డె సుభాష్, బీరెల్లి వికాస్, బీరెల్లి విలాస్, బీరెల్లి నర్సయ్య, వక్కల రాములు, వక్కల హరీష్,బీరెల్లి లగాన్,బీరెల్లి మహేందర్, అల్లూరి శేఖర్,పొన్నాల రమేష్,

# జనావాసాల మధ్య అక్రమ డాంబర్ ప్లాంట్ బహిర్గతం? ప్రజల ఆరోగ్యంపై ముప్పు -- వెంటనే చర్యలు కోరుతూ ఆగ్రహం



పర్వతగిరి, (ప్రజాదర్బార్),ఏప్రిల్ 14: జనావాసాల మధ్యలోనే అనుమతులు లేకుండా డాంబర్ ప్లాంట్ ఏర్పాటు చేశారనే ఆరోపణలు వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో కలకలం రేపుతున్నాయి. ముంజాలకుంట గ్రామపంచాయతీ పరిధిలోని నర్రెంగ తండాలో నిబంధనలకు విరుద్ధంగా ప్లాంట్ నడుస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాలుష్య నియంత్రణ మండలి, రెవెన్యూ, గ్రామపంచాయతీ వంటి సంబంధిత శాఖల అనుమతులు లేకుండానే ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో గ్రామస్తులు, రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ అండతో నిర్వాహకులు యథేచ్ఛగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. డాంబర్ ప్లాంట్ వల్ల గాలి కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పచ్చని తండాలో కాలుష్యం వ్యాపించేలా ప్లాంట్ ఏర్పాటు చేయడం దురుద్దేశపూర్వకమని గ్రామస్తులు విమర్శిస్తు న్నారు. ప్లాంట్ వద్ద ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు ఎలాంటి సమాచారం లేకుండా ప్లాంట్ ఏర్పాటు చేయడంపై ఆగ్రహంతో గ్రామస్తులు ప్లాంట్ వద్దకు వెళ్లి యాజమాన్యాన్ని ప్రశ్నించగా, సరైన సమాధానం ఇవ్వకుండా అక్కడి నుంచి తప్పించుకున్నారని ఆరోపిం చారు. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే విధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానికుడు వినీత్ నాయక్ మాట్లా డుతూ, “జనావాసాల మధ్య ఇలాంటి డాంబర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమే. ప్లాంట్‌ను తొలగించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి” అని అన్నారు. సమగ్ర విచారణకు డిమాండ్ ప్లాంట్‌కు అవసరమైన అనుమతులు ఉన్నాయా? ఏ రకమైన భూమిలో ఏర్పాటు చేశారు? కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటిస్తున్నారా? అనే అంశాలపై ఉ న్నతాధికారులు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ ఘటనపై సంబంధిత శాఖలు ఎలా స్పందిస్తాయో వేచి చూడాల్సి ఉంది.

# మేడిపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు - నివాళులు అర్పించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి



మేడిపల్లి,ఏప్రిల్14(ప్రజా దర్బార్) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మేడిపల్లిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం,వెస్ట్ క్రాంతి కాలనీలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాం జలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమానత్వం,సామాజిక న్యాయం కోసం చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువత ఆయన ఆలోచనలను జీవితంలో అమలు చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించాలనే అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి,మాజీ కార్పొరేటర్లు మధుసూదన్ రెడ్డి,కౌడే పోచయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల,యూత్ అధ్యక్షులు ప్రభు,జావీద్ ఖాన్,ఆంజనేయులు,బాలరాజు, అశోక్,మల్లం వెంకటేష్ గౌడ్,బుల్లెట్ శంకర్,వరికల శ్రీనివాస్,సోమేశ్,అక్కల శ్రీనివాస్,కిరణ్ నాయక్, శంకర్ చారి,కళ్యాని, రమేష్, జంగయ్య,శ్రీనివాస్, పన్నాభాయ్,సత్యం, సతీష్,రంజిత్ రెడ్డి,క్రాంతి కాలనీ అధ్యక్షుడు నర్సింహతో పాటు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకల్లో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ



మరిపెడ ప్రజాదర్బార్ ఏప్రిల్14:-మరిపెడ మండలం ఆనేపురం గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఎస్సై వీరభద్రరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం, గ్రామ ప్రజలతో కలిసి రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయిం చారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని ఆయన సూచించారు .అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ సమాజంలో శాంతి భద్రతలను కాపాడాలని ఎస్సై వీరభద్రరావు పిలుపుని చ్చారు గ్రామ సర్పంచ్ పసుమతి, లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర సమన్వయకర్త రమేష్ నాయక్, బ్లూ ఇండియా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగన్న, గ్రామ అంబేద్కర్ యూత్ యువకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



చంద్రుగొండ ఏప్రిల్ 14 ప్రజా దర్బార్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం చంద్రు గొండ మండలం రావికంపాడు గ్రామపం చాయతీ ఆఫీస్ నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య సరిత సుధాకర్ పూలమాలలు వేశారు అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ గురించి ఎంత చెప్పినా తక్కువేనని సామాజిక న్యాయం సమానత్వం కోసం పోరాడాడని అణగారిన వర్గాల కోసం కృషి చేశారని భారత రాజ్యాంగ నిర్మాతగా ప్రసిద్ధి చెందారని అన్నారు. కాంగ్రెస్గ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భోగిన బోయిన కోటేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు భూక్య సుధాకర్ పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు రామాలయ కమిటీ చైర్మన్ ఇనుముల కృష్ణయ్య కాంగ్రెస్ నాయకులు పోతురాజు వెంకన్న కుక్కల గోవిందరావు మద్దిబోయిన రాము లక్ష్మణరావు పాల్గొన్నారు.

# హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజా దర్బార్)నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని డీహెచ్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి ఉత్సవాలు జరిపినారు అనంతరం దళిత హక్కుల పోరాట సమితి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఒక వ్యక్తి మేధస్సు, ఈ దేశ గమనాన్ని, గమ్యాన్ని మార్చడమే కాకుండా, దాని సామాజిక అంతరాత్మను తట్టి లేపిన సందర్భాలు అరుదు. అటువంటి అరుదైన మహోన్నత వ్యక్తి డాక్టర్ భీమరావ్ రామ్ జీ అంబేద్కర్. నేడు ఆయన 135వ జయంతిని జరుపుకుంటున్న తరుణంలో, ఆయనను కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడిగా కాకుండా, ఒక నవ సమాజ రూపశిల్పిగా గుర్తించాలి. దేశం ఎదుర్కొంటున్న అనేక సవాళ్లకు ఆతను అందించిన తాత్విక పరిష్కారాలను లోతుగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఆ తాత్విక పునాదిగా నేడు భారత సమాజాన్ని కట్టి ఒక మహోజ్వలమైన మానవ సమాజాన్ని నిర్మించడానికి ఆచరణాత్మకమైన రాజకీయ జ్ఞాన యుద్ధాన్ని నిర్మించవలసిన ఒక చారిత్రక అనివార్యత ఆయన అనుచరుల మీద ఇప్పటికీ ఉంది. స్వేచ్ఛ, సమానత్వం, సౌభాతృత్వం, న్యాయం , స్త్రీ విముక్తి పునాదులపై ఒక ఆధునిక భారతాన్ని నిర్మించాలని ఆయన కలలు గన్నారు. అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిపుణుడు మాత్రమే కాదు, గొప్ప ఆర్థికవేత్త కూడా. భారతదేశ ఆర్థిక సమస్యలకు ఆయన ‘స్టేట్ సోషలిజం’ (క్ష్వ రాశీఎఞఖశ్రీఱంఎ) పరిష్కారమని తన స్టేట్ సెండ్ మైనారిటీస్ -1945లో సవివరంగా వివరించారు . భూమి, కీలక పరిశ్రమలు మరియు భీమా వంటి రంగాలపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## నాగారంలో ఘనంగా ప్రపంచ మేధావి


# డాక్టర్ బాబా సాహెబ్ జన్మదిన వేడుకలు

నెక్కొండ ప్రజాదర్బార్ ఏప్రిల్14 ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, మొట్ట మొదటి న్యాయ శాఖ మంత్రి, సమాజ వివక్ష అసమానతలు, అంటరానితనం, కుల నిర్మూలన దేశ ప్రజలకు విద్య, వైద్యం, సమానవత్వం కోసం పోరాటం చేసిన గొప్ప మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను నెక్కొండ మండలంలోని నాగారం గ్రామంలో మల మహానాడు కుల పెద్ద మనుషులు పొనకంటి యాకయ్య, పొనకంటి బుచ్చిరాములు సమక్షంలో, అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు సింగుడాల వెంకన్న, ఉపాధ్యక్షులు దాసరి అరవింద్, ట్రెజరర్ ముడుసు స్వామి ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకల సందర్భంగ అంబేద్కర్ జెండాలతో ప్రధాన రహదారితో పాటు ప్రతి వీధులలో జై భీమ్ జై భీమ్, అంబేద్కర్ కొందరి వారు కాదు అందరి వారు అనే నినాదాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా గ్రామ ప్రథమ పౌరురాలు నాంపల్లి విజయ శ్రీనివాస్, ఉప సర్పంచ్ రామ్మడుగు రాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ముత్యాల రాజశేఖర్, గ్రామ పాలక వర్గం హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అంబేద్కర్ కళల సమాజాన్ని నిర్మించాలని కొనియాడారు. అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా పొనకంటి కొమ్మలు స్మారకార్థం వారి భార్య పొనకంటి అమృతమ్మ చొరవతో కుమారులు పొనకంటి శ్రీనివాస్, పొనకంటి



నరేష్ లు కలిసి అంబేద్కర్ యువజన సంఘానికి 55 టీ షర్ట్స్ గ్రామ పెద్దల చేతుల మీదుగా పెద్ద మనస్సుతో పంపిణీ చేసి మానవత్వం చాటుకున్న తీరు అమోఘం. మాల కుల సంఘం నుండి మొట్టమొదటి సారిగా ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడిన గుండ్ల వెంకన్న లలిత ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై మాట్లాడారు. చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరొచ్చని, గ్రామ స్థాయి నుండి దేశ స్థాయి వరకు పేద దనిక మధ్య తరగతి అనే తేడా లేకుండా ఓటు హక్కుతో ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కావొచ్చని అన్నారు. ఇంతటి గొప్ప అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్యేకంగా యువతను కోరారు. ఈ సందర్భంగా ఉన్న ఊరు కన్న తల్లితో సమానామని, గ్రామానికి ఏదో ఒకటి చేయాలనే సంకల్పంతో పెద్ద మనస్సుతో ఆలోచించి గ్రామ స్థాయి యువత చదువులో ముందుండాలని తమ స్వంత గృహాన్ని మరమ్మత్తులు చేసి గ్రామ శాఖ గ్రంథాలయానికి వినియోగిస్తానని పెద్ద మనస్సుతో తెలిపారు. గ్రంథాలయానికి కావలసిన కాంపిటీషన్ పుస్తకాలను కూడా పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాల కుల సంఘంలో భారత రాజ్యాంగ ఫలాలు పొంది ప్రభుత్వ ఉద్యాగాలు సాధించిన వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అందుకు ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం, గ్రామస్థులు కలిసి వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో మాల మహానాడు చొరవతో మహా అన్నదానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాల మహానాడు సభ్యులు, గ్రామ ప్రజలు, రైతులు, మహిళలు, యువకులు, విధ్యార్థులు హాజరైనారు.

## చింతకాని మండల కాంగ్రెస్ నాయకులకు నియామక పత్రాలు అందజేత...



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ కార్యదర్శిగా నియమితులైన చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు కొప్పుల గోవిందరావు, ఎస్.కె అబ్దుల్ నబీ లు నియామక పత్రంని ఈరోజు ఖమ్మం సంజీవరెడ్డి భవన్ నందు టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామ సహాయం రఘురామరెడ్డి,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,మరియు చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు చేతుల మీదగా అందజేశారు.. అనంతరం చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు ఇరువురికి సాల్వాతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు,కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జోగులాంబ గద్వాల జిల్లా అభివృద్ధికి కృషి అంబేడ్కర్ జయంతి వేడుకల్లో - ఎంపీ మల్లు రవి...

గద్వాల ఫోటోగ్రాఫర్ ఏప్రిల్ 14 (ప్రజా దర్బార్): భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ రాజ్యాంగంలో అణగారిన వర్గాల ప్రజలకు రిజర్వేషన్లు కల్పించడంతో విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో ఆయా వర్గాల ప్రజలకు ప్రాధాన్యత కల్పించబడిందని నాగర్కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు..రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ 135 వ జయంతినీ పురస్కరించుకొని మంగళవారం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గద్వాల అంబేడ్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి ఎంపీ మల్లు రవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా అతిథులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పలు రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నేతలు, తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పక్కనే ఏర్పాటు చేసిన వేదిక వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి పూజలు చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు..ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని సులువుగా అర్థం చేసుకోవడానికి పీఠికను ఆధారంగా చేసుకుని భారత రాజ్యాంగం ముఖ్యాంశాలు పేరుతో తాను స్వయంగా 30 వేల పుస్తకాలను ముద్రింపజేసినట్లు చెప్పారు. ప్రజలు తమ హక్కులు, బాధ్యతలను తెలుసుకునేందుకు రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, ఇతర అంశాలు దోహదపడతాయన్నారు. సమాజంలోని అవస్థలు రూపుమాపాలంటే ప్రజల్లో ఉండి పోరాటం చేసేందుకు రాజ్యాంగం కల్పించిన హక్కులు ఉపయోగపడతాయన్నారు. రిజర్వేషన్స్ వలన ఎంతోమంది అణగారిన వర్గాల ప్రజలు ప్రజాప్రతినిధులుగా, ఉన్నతాధికారులుగా ఎదగడం జరిగిందన్నారు. అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల మేలుకు వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్రంలో నూతనంగా 105 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాలయాలను స్థాపించి, అన్ని వర్గాల విద్యార్థులు అక్కడ కలిసి చదువుకునేందుకు కృషి చేస్తుందన్నారు. జిల్లాలో తరచూ విజిలెన్స్, దిశ కమిటీ, ఎన్ ఫోర్స్ మెంట్ సమావేశాలు నిర్వహించి ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి పాటుపడతామన్నారు. డోర్నకల్ నుంచి సూర్యాపేట, నల్లగొండ, కల్వకుర్తి, నాగర్కర్నూల్, వనపర్తి మీదుగా గద్వాల వరకు రైల్వే లైన్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గద్వాల రైల్వే స్థలంలో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి, జిల్లాలో ఎస్సీ, ఎస్టీ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు ప్రయత్నిస్తానన్నారు. గద్వాలలో అంబేడ్కర్ కళాభవన్ నిర్మాణానికి, నూతన విగ్రహ ఏర్పాటుకు, బాబు జగ్జీవన్ రామ్ భవన నిర్మాణానికి తన ఎంపీ నిధులను కేటాయిస్తానన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో సంక్షేమ వసతి గృహాల్లో, పాఠశాలల్లో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారానికి తన ఎంపీ నిధులను కేటాయిస్తానన్నారు. జిల్లాలో ఇతర సమస్యల పరిష్కారానికి తన వంతుగా ఎల్లవేళలా సహకారం అందిస్తానన్నారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ భారతరత్న అంబేడ్కర్ నిమ్న కులాల ప్రజల అభ్యున్నతికి ఎంతో దూరదృష్టితో రాజ్యాంగంలో వారికి రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని, ఆయన తన జీవితాంతం అందరికీ స్వేచ్ఛ, సమానత్వాల కోసం కృషి చేశారన్నారు. రాజ్యాంగంతో భారతదేశం గణతంత్ర, లౌకిక, ప్రజాస్వామ్య దేశంగా రూపొందడమే కాక భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. శాసన, న్యాయ వ్యవస్థలతో పాటు సివిల్ సర్వీసులు, పబ్లిక్ సర్వీస్ కమిషన్లు, ఇతరాత్ర చట్టాల గురించి రాజ్యాంగంలోని వివిధ ఆర్టికల్స్ ద్వారా ప్రస్తావించడం జరిగిందన్నారు. సెన్సస్ సమయంలో జిల్లా ప్రజలు సరైన సమాచారం జిల్లాలో ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తామని, ఎక్కడైనా అంటరానితనం ఉంటే తగు చర్యలు తీసుకుంటామన్నారు. భారత రాజ్యాంగం ముఖ్యాంశాలు పుస్తకాన్ని ప్రజాప్రతినిధులు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు చదవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ఏదైనా ఒక చట్టాన్ని రూపొందించడానికి ఎన్నో సవాళ్లు ఎదురవుతుంటాయని, అలాంటిది భారత రాజ్యాంగాన్ని సమగ్రంగా రచించిన డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ భారతదేశంలో జన్మించడం మన అందరి అదృష్టమని కొనియాడారు.

## చింతకాని మండల కాంగ్రెస్ నాయకులకు నియామక పత్రాలు అందజేత...

ప్రజా దర్బార్ చింతకాని ఏప్రిల్ 14...(ప్రతినిది) ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ కార్యదర్శిగా నియమితులైన చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు కొప్పుల గోవిందరావు, ఎస్.కె అబ్దుల్ నబీ లు నియామక పత్రంని ఈరోజు ఖమ్మం సంజీవరెడ్డి భవన్ నందు టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొం గులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామ సహాయం రఘురామరెడ్డి,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,మరియు చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు చేతుల మీదగా అందజేశారు.. చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు ఇరువురికి సాల్వాతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు,కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్యానికి దూరంగా వైద్యం...

## --పర్వతాపూర్ ప్రజల కష్టాలు --ప్రాణాలకు పందెంగా మారిన ప్రయాణం... --పల్లె దవాఖానా ఏర్పాటుకు మాజీ సర్పంచ్ దర్గ సరస్వతి వెంకటేష్ విజ్ఞప్తి --మహిళలు, వృద్ధులు, చిన్నారులకు తీవ్ర ఇబ్బందులు --ప్రభుత్వం తక్షణ స్పందన అవసరం



కొందుర్గు మండలం, పర్వతాపూర్ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలంటే పల్లె దవాఖానాల ఏర్పాటు కీలకమని పర్వతాపూర్ గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. సుమారు 1500 మంది జనాభా ఉన్న పర్వతాపూర్ గ్రామంలో ప్రాథమిక వైద్య సదుపాయాల లేమితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ సర్పంచ్ దర్గ సరస్వతి వెంకటేష్ ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో మహిళలు, వృద్ధులు, చిన్నారులు అనారోగ్యాలకు గురైనప్పుడు సమీపంలో సరైన వైద్య సేవలు లేకపోవడంతో కొందుర్గు వరకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే పర్వతాపూర్ నుంచి కొందుర్గుకు నేరుగా రవాణా సౌకర్యం లేకపోవడం సమస్యను మరింత తీవ్రముగా మారుస్తోంది. ముందుగా రాంచంద్రపూర్ వరకు ఒక వాహనంలో వెళ్లి, అక్కడి నుంచి మరో వాహనం ఎక్కి కొందుర్గుకు చేరుకోవాల్సి రావడం వల్ల అనారోగ్యంతో బాధపడుతున్నవారికి తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో సమయానికి వైద్యం అందకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు మరింత తీవ్రతరమవుతున్నాయని, కొన్నిసార్లు ప్రాణాపాయం కూడా ఏర్పడే ప్రమాదం ఉందని వారు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పర్వతాపూర్ గ్రామంలోనే పల్లె దవాఖానా ఏర్పాటు చేస్తే గ్రామ ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దర్గ సరస్వతి వెంకటేష్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో ఆరోగ్య రంగం అత్యంత ప్రాధాన్యత కలిగినదని అన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా ప్రభుత్వం తక్షణమే స్పందించి పర్వతాపూర్‌లో పల్లె దవాఖానా ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇది అమలులోకి వస్తే సమీప గ్రామాల ప్రజలకు కూడా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు కాశ యాదయ్య, గ్రామస్థుడు ఈసరి మల్లేష్ తదితరులు పాల్గొని ప్రభుత్వానికి తమ సమస్యలను తెలియజేయాలని కోరారు. గ్రామంలో వైద్య సదుపాయాల కొరతను పరిష్కరించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## క్రీడలు స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయి.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజా దర్బార్ ):ఎస్జిటియు (సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్) జోగులాంబ గద్వాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీ నుంచి 14వ తేదీ వరకు గద్వాల ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన టిపిఎల్ (టీచర్స్ ప్రీమియం లీగ్) క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేతలకు మంగళవారం నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు మొదటిసారి ఈ క్రీడల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, తాము నేర్చుకున్న క్రీడా నైపుణ్యాలను తమ పాఠశాలలోని విద్యార్థులకు నేర్పించాలని సూచించారు. 200 మంది క్రీడాకారులకు 12 టీములుగా క్రికెట్ మ్యాచ్ లను సమర్థవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. అనంతరం క్రికెట్ పోటీల విజేతగా నిలిచిన గట్టు గేమర్స్ జట్టుకు రూ. 20 వేల చెక్కు, రన్నర్స్ గా నిలిచిన గద్వాల గ్లాడియేటర్స్ జట్టుకు రూ. 15 వేల చెక్కు తో పాటు పతకాలు, ట్రోఫీలను కలెక్టర్ అందజేశారు. వివిధ విభాగాల్లో ప్రతిభ చాటి న క్రీడాకారులకు కూడా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఈవో విజయలక్ష్మి, ఇన్చార్జి డి వై ఎస్ ఓ రామలింగేశ్వర్ గౌడ్, వివిధ మండలాల విద్యా ధికారులు, ఇతర అధికారులు, ఎస్జిటియు నేతలు, ఉపా ధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపిన సూర్యుడు అంబేద్కర్

## తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఏప్రిల్14(ప్రజాదర్బార్) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి ఆదర్శమని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్,వికారాబాద్ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలోని విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు.ముందుగా వికారాబాద్ మండలం కొటాలగూడ గ్రామంలో బి.ఆర్. అంబేద్కర్ నూతన విగ్రహాన్ని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆవిష్కరించారు. ఎన్నేపల్లి చౌరస్తాలో, ఆర్టీసీ బస్ డిపో ముందున్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసిసభాపతి ప్రసాద్ కుమార్ నివాళ్ళు అర్పించారు.ఈసందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ..రాజ్యాంగ ప్రదాత, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు, భారతరత్న డాక్టర్ భీం రావు అంబెడ్కర్ 135 వ జయంతి సందర్భంగా వారికి నా ఘన నివాళులు అర్పిస్తున్నానన్నారు.భారతదేశంలో సామాజిక మార్పులకు కారణమైన సంఘ సంస్కర్త జ్యోతిబా పూలే , రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, పేదల పక్షపాతి బాబు జగ్జీవన్ రామ్ ల్యూ జన్మించింది ఎప్రిల్ నెలలోనే అని చెప్పారు.స్వతంత్ర్య భారతదేశానికి తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన అంబేద్కర్ సమాజాన్ని కదిలించాడని, సమాజంతో పాటు రాజ్యమే కదిలింది. అంబేద్కర్ రాజ్యాంగమై నిలిచాడన్నారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది గాంధీ వలన అయితే, స్వతంత్ర భారత దేశ పరిపాలన సజావుగా జరగడానికి, దేశ పౌరులు శాంతి పూర్వకంగా బతకడానికి అవసరమైన రాజ్యాంగ రచనలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి అంబేడ్కర్ అన్నారు.అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన చిన్న రాష్ట్రాల ఏర్పాటు అంశంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు.అంబేద్కర్ అనేది ఒక పేరు కాదు, అది ఈ దేశ ప్రజల జీవన రేఖ. దళిత, బడుగు బలహీన వర్గాల జీవితాలకు వెలుగును ఇచ్చిన సూర్యుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈరోజు దేశంలో అట్టడుగు వర్గాలు విద్య, ఉద్యోగాలలో తమ వాటాను పొందుతూ, రాజకీయ రంగాలలో కీలకమైన పదవులలో ఉంటున్నారు అంటే దానికి కారణం అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు మాత్రమే అని చెప్పుకొచ్చారు.అంబెద్కర్ కల్పించిన రాజ్యాంగం హక్కుల ద్వారా ఈరోజు దేశంలోని ప్రతి పౌరుడుకి సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా సమానమైన అవకాశాలు అందుతున్నాయని తెలిపారు.పూరి గుడిసెలో, గిరిజన గూడేలలో పుట్టిన వారు కూడా దేశ అత్యున్నత పదవులు పొందుతున్నారు అంటే దానికి ఏకైక కారణం అంబేద్కర్ అందించిన రిజర్వేషన్లు అనే బ్రహ్మాస్త్రం అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశంలోనే మొదటిసారిగా నేను శాసనసభ సభాపతి స్థానంలో ఉండగా తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు ప్రారంభించామని స్పీకర్ చెప్పారు.దళిత, గిరిజన, బీసీ బిడ్డలు వసతి పొందే సంక్షేమ హాస్టల్ లో గతంలో ఎప్పుడూ లేని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 200 శాతం కాస్మొటిక్ చార్జీలను, 40 శాతం మెస్ చార్జీలను పెంచిందని గుర్తు చేశారు.రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో రెండు వందల కోట్లతో ఇరవై ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నారు. దీనితో పేద దళిత, గిరిజన, బీసీ వర్గాల పిల్లలకు కార్పోరేట్ స్థాయి విద్య అందుతుంది. ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఉదయం పూట అల్పాహార పథకం, ఇంటర్ మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించిందని అన్నారు.అంబేద్కర్ పోరాట స్ఫూర్తితో నేటి యువత తమ జీవిత లక్ష్యాలను సాదించి ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుకుంటున్నానని, అప్పుడే వారికి మనం నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళం అవుతామన్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వరరెడ్డి, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, అడిషనల్ కలెక్టర్ ఉమాశంకర్, జడ్పి సిఇఓ సుదీర్, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయ సాధనలో కెసిఆర్ అడుగుజాడలు

# బిఆర్ఎస్ చింతకాని మండల శాఖ నివాళులు

ప్రజా దర్బార్ చింతకాని ఏప్రిల్ 14...(ప్రతినిధి) నేడు మన మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను లిబిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు బాబా సాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గౌరవ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (ఖజ=) అంబేద్కర్ ఆశయాలను అక్షరాలా అమలు చేశారని గుర్తు చేసుకున్నారు గౌరవ ప్రతీక:లి సచివాలయానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరు పెట్టడం ద్వారా దేశానికే ఆదర్శంగా నిలిచారు. విశ్వరూపం: హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించి మన ఆత్మగౌరవాన్ని చాటిచెప్పారు. ఆర్థిక తోడ్పాటు:దళిత బంధు' వంటి విప్లవాత్మక పథకంతో దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు కెసిఆర్ ?విద్యాయజ్ఞం: గురుకుల విద్య ద్వారా అణగారిన వర్గాల బిడ్డలకు కార్పొరేట్ స్థాయి




విద్యను ఉచితంగా అందించి అంబేద్కర్ కలలుగన్న విద్యావంతుల సమాజాన్ని నిర్మించారు. బాబా సాహెబ్ చూపిన బాట – కెసిఆర్ నడిచిన దారి" – ఇదే తెలంగాణ ప్రగతికి సాక్ష్యం! ?అంబేద్కర్ గారి ఆశయాలను కొనసాగిస్తూ, అణగారిన వర్గాల సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు... ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ చింతకాని మండల కార్యదర్శి బొడ్డు వెంకటరామారావు,మాజీ ఎంపీపీ రత్నాకర్, మాజీ వైస్ ఎంపీపీ హన్మంతరావు, సర్పంచ్ లు పరిశుద్ధరావు,వీరబాబు, మాజీ డైరెక్టర్ నాగయ్య నారపోగు,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం శ్రీను, రామకృష్ణాపురం శాఖ అధ్యక్షులు పిన్నెల్లి శ్రీను,నాగిలికొండ మాజీ సర్పంచ్ చాట్ల సురేష్, మాజీ ఎంపీటీసీ భగవాన్,గాంధీనగర్ కాలని మాజీ సర్పంచ్ డేవిడ్, శాఖ అధ్యక్షులు కొండలు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన....సిద్ధార్థ్ విక్రమ్ సింగ్





డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా చితకాని మండల పరిధిలోని నరసింహాపురం ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈయొక్క కార్యక్రమంలో చింతకాని మండల తహసిల్దార్ బాబ్జీ ప్రసాద్,మండల పరిషత్ అధికారి శ్రీనివాసరావు, చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ వీరేందర్ , నరసింహాపురం గ్రామ సర్పంచ్ లోయ ఉపేందర్, ఉప సర్పంచ్ వీరబాబు

# ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

మక్తల్ ఏప్రిల్ 14ప్రజాదర్బార్ మక్తల్ నియోజకవర్గం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి జనసేన పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జనసేన పార్టీ మక్తల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ.. కుల రహిత సమాజం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే నేడు ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు లభిస్తున్నాయని, బాబాసాహెబ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ



కృషి చేయాలని పిలుపునిచ్చారు. మరియు ఆయన జీవితం అంట సమానత్వం స్వేచ్ఛ విద్య కోసం పోరాడారు అని ఆయన అన్నారు ఈ కార్య క్రమం లో పాల్గొన్న నాయకులు నారాయణపేట జిల్లా నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట్, హనుమంతు, నరసింహ, రామన్ గౌడ్, అరుణ్ గౌడ్, అశోక్ మరియు మద్దూరు మండల నాయకులు వెంకటేశ్, అరుణ్, శబరిష్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో జెన్ డైమండ్ నూతనం స్టోర్ ప్రారంభం

హైదరాబాద్, ఏప్రిల్ 14 (ప్రజా దర్బార్) : ప్రపంచ వ్యాప్తంగా 450కి పైగా స్టోర్లతో కార్యకలాపాలను నిర్వహిస్తున్న, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఫైన్ జ్యువెలరీ బ్రాండ్ అయిన జెన్ డైమండ్ హైదరాబాద్‌లోని లేక్ షోర్ మాల్‌లో తమ కొత్త స్టోర్‌ను ప్రారంభించినట్లు జెన్ డైమండ్ మేనేజింగ్ డైరెక్టర్ నీల్ సోనావాలా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ గతేడాది జెన్నిఫర్ లోపెజ్‌ను తమ బ్రాండ్ అంబాసడర్‌గా ప్రకటించినట్లు తెలిపారు. వినియోగదారులకు 'ట్రేడ్ యువర్ ఓల్డ్ గోల్డ్'ఆఫర్ ద్వారా అదనపు ప్రయోజనాలను కూడా అందిస్తుందని తెలిపారు. ఈ ఆఫర్ కింద, వినియోగదారులు తమ పాత బంగారానికి అప్పటి మార్కెట్ విలువతో పాటు గ్రాముకు అదనంగా రూ.2,400 పొందుతారని చెప్పారు. తద్వారా వారు తమ వద్ద ఉన్న బంగారాన్ని సరికొత్త, అర్థవంతమైన ఆభరణాలుగా మార్చుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అసాధారణమైన నాణ్యత గల సహజ వజ్రాల ఆభరణాలను రూపొందించడంలో తమ నైపుణ్యానికి ప్రసిద్ధి చెందిన జెన్ డైమండ్, శాశ్వతమైన కళాత్మకతను సమకాలీన సౌందర్యంతో సజావుగా మిళితం చేస్తుందని అన్నారు.



# హాలియా మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

హాలియా (ప్రతినిధి) ఏప్రిల్ 14(ప్రజాదర్బార్):–డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా హాలియా పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరికి విద్యాతోనే ప్రగతి సాధ్యమని, ప్రతివ్యక్తికి సమాన హక్కులు ఉండాలని బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి రిజర్వేషన్లు ఉండేవిదంగా, అందరికి ఓటు హక్కును కల్పించేవిదంగా రాజ్యాంగమును రూపొందించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో డ్రాఫ్టింగ్ కమిటీ ముసాయిదా అధ్యక్షుడిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రాజ్యాంగ రచనను పూర్తి చేశారు అని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతీ ఒక్కరు




కృషి చేయాలనీ అన్నారు. అదేవిధంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అర్రైవ్ – అలైవ్ రోడ్ సేఫ్టీ లో భాగంగా హాలియా మున్సిపాలిటీ రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసుకొని దానిలో భాగంగా వివిధ రంగాలలో ప్రముఖులను కమిటీ సభ్యులుగా చేరుస్తూ రోడ్లపై జరిగే ప్రమాదాలను అరికట్టాలని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వైస్ చైర్మన్ గౌనీ రాజా రమేష్ , రెండో వార్డ్ కౌన్సిలర్ సలహాదారు నకరికంటి సైదులు, 4వ వార్డ్ కౌన్సిలర్ కడమంచి ప్రమీల శ్రీను , 5వ వార్డు కౌన్సిలర్ సలహాదారు చిట్టిపోలు కరుణాసాగర్, 8వ వార్డు కౌన్సిలర్ సలహాదారు మజాహర్ మొహినుద్దీన్ ,10వ వార్డు కౌన్సిలర్ సలహాదారు పిల్లి ఆంజనేయులు , 12వ వార్డు సలహాదారు ఎడవల్లి రంజిత్, మున్సిపాలిటీ రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పండుగల అంబేద్కర్ జయంతి వేడుకలు



తల్లాడ ఏప్రిల్14 ప్రజా దర్బార్ ప్రతినిధి:భారతదేశ పితామహుడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మండల పరిధిలో ముద్దునూరు గ్రామపంచాయతీ లో కమిటీ హాల్ ప్రాంగణం నందు అంగరంగ వైభవంగా జయంతి వేడుకలను పండుగల నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ప్రముఖులు ముద్దనూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుఇనపనూరి సీతయ్య, డాక్టర్ జి.ప్రసాదరావు,, బీసీ సంఘ నాయకులు వి. వెంకటేశ్వర్లు భూతం కృష్ణార్జునరావ్ మాట్లాడుతూ అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన భారతదేశానికి దిక్సూచి అపర మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు కంటికి కనిపించని భగవంతుడు మనిషి జీవితానికి ఏం చేశాడో తెలియదు కానీ రాజ్యాంగం నిర్మాణం ద్వారా దేశం లోని ప్రతి ఒక్కరి జీవిత చక్రాన్ని మార్చిన మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు కానీ కొన్ని శక్తులు ఆ మహనీయుని కొన్ని కులాలకు పరిమితం చేసే కుట్ర జరుగుతుందని అన్నారు 6నాటి కాలంలో బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన మాజీ ప్రధాని ఇంద్ర గాంధీని మనువాదుల సైతం వితంతువు అని నెపంతో గుడి ప్రవేశాన్ని నిషేధిస్తే రాజ్యాంగం కల్పించిన హక్కులతో ఆమెని గుడి ప్రవేశం కల్పించిన చరిత్ర రాజ్యాంగాన్నిదనివారు గుర్తు చేశారు అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి మిఠాయి లడ్డు స్వీట్లు పంపిణీ చేసి పలువురకు సన్మాన కార్యక్రమాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఊటుకూరి ఏసు ,చిన్న రంగయ్య ఏసోబు, జార్జి, మోష, ఆదూర్ శివ వార్డు నెంబర్ ఇసనపల్లి రాధా ,అబ్రహం బీసీ సెల్ నాయకులు కంభంపాటి పెద్ద కృష్ణ ,జయపతిరావు, తిరుపతిరావు ,రాజేష్ రత్న కిషోర్ ,నాగేశ్వరరావునరసింహారావు, అశోక్ ,అర్జున్ రావు, కళావతి ,కుమారి, జయమ్మ సంగెపు ఏబు, విజయ్,మారుతమ్మ, రజిని, ఆ కాలనీ వాసులు మహిళలు పిల్లలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ఛలో ఇందిరా పార్క్ పోస్టర్ ఆవిష్కరణ

## విద్యా హక్కుల కోసం పోరాటానికి శ్రీకారం



సూర్యాపేట, ప్రజాదర్బార్ ప్రతినిధి:ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా విద్యార్థుల హక్కులను సాధించేందుకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ చేపట్టిన పోరాటానికి మరింత ఊపందిస్తూ, “ఛలో ఇందిరా పార్క్” కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులపై అధిక ఫీజులు మోపుతూ తల్లిదండ్రులను తీవ్ర ఆర్థిక భారానికి గురిచేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య ప్రతి ఒక్కరికీ మౌలిక హక్కు కావాలని, కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అది వ్యాపారంగా మారిపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 26 న ఇందిరా పార్క్ హైదరాబాద్ లో జరగబోయే “ఫీజుల దోపిడీ పై పోరు -- విద్యా హక్కు సాధనకై ధర్నా” ఈ ధర్నా ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే ప్రధాన ఉద్దేశమని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కొన్నే మంజుల గౌడ్, టౌన్ అధ్యక్షులు కుంభం నాగరాజు, ఆత్మకూరు (రా)మండలాధ్యక్షుడు బొల్లె సైదులు, పెన్ పహాడ్ మండలాధ్యక్షుడు ఆవుల అంజయ్య,మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు వర్రె కవిత, బొమ్మగాని సైదులు, వెంకటేశ్,సూపర్ సైదులు,వట్యాల శేఖర్,నెలచర్ల మధు, బానోత్ ఛాంప్ల,పగిళ్ల శరత్,లింగాల సైదులు, వట్టే లింగరాజు,బోడ పట్ల మధు,తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఘనంగా నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజా దర్బార్) భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పూలమాలలువేసిఘనంగా. నివాళులు అర్పించారు, కౌన్సిలర్లు న్యాజీపేటపాండు, అర్జునయ్య, జయప్రకాష్ చారి,కవిత ఎల్లయ్య,జయలక్ష్మి టింకు చారి,మాజీ మార్కెట్ చైర్మన్ వెంకటయ్య,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబు రావు,పార్టీ సీనియర్ నాయకులు అర్థం రవి,సురేందర్ రెడ్డి,ఎలిమె సత్యం, కందూర్తిరు పతయ్య ,పార్థసారథి,లక్ష్మయ్య,ఆలూరి నరేందర్,బాల గౌడ్,మోహన్ గౌడ్,షఫీ ఖాన్,పాలమూరు శివ,రమణ,దేవేందర్ రెడ్డి,విష్ణు సాగర్,సంతు దూకుడు,యది,స్వామి సాగర్,వెంకటేష్,కిరణ్,తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ప్రపంచ మేధావి



కొండపాక (ప్రజాదర్బార్) ఏప్రిల్ 15:భారతరత్న, దళిత ధీన బంధువుడు, సంఘసంస్కర్త, ఆర్థికవేత్త, రాజకీయ సాంస్కృతిక విజ్ఞానము కలిగిన ప్రపంచ జ్ఞాని అయిన డాక్టర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా దుద్దెడ గ్రామంలో ఆయనకు ఘన నివాళులర్పిస్తూ దళిత సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాకీ చంద్రభాను అన్నారు. అట్టడుగు వర్గాల కులంలో పుట్టి అనేక అవమానాలను, చీదరింపులను , చీత్కారాలను విమర్శలను ఎదుర్కొని వాటిని రూపుమాపాలంటే జీవితంలో చదువు ఒక్కటే ఈ వ్యవస్థను మార్చగలుగుతుందని, ప్రపంచానికి విజ్ఞానాన్ని అందించేది ఒకే ఒకటి చదువు అని భావించి, ప్రపంచలోనీ గొప్పనైనటువంటి గొప్ప చదువులు అన్నింటిని చదివి రాజ్యాంగాన్ని రచించి నేడు ప్రపంచ మేధావిగా పేరుపొంది, నేడు ఐక్యరాజ్యసమితిలో సైతం తన చిత్రపటాన్ని ఆవిష్కరింపచేసిన జ్ఞానవంతుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులు ఎమ్మెల్యే

బషీరాబాద్ ఏప్రిల్ 14 (ప్రజా దర్బార్) వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి,నివాళులు అర్పించిన శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి,ఈ సందర్భంలో శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మేధావి,యువత ఆయన అడుగుజాడల్లో నడిచి ఆశయాలను నెరవేర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సిములు గౌడ్,బషీరాబాద్ గ్రామ సర్పంచ్ వెంకటేష్ మహారాజ్,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు శంకరప్ప,ఆర్.కృష్ణ,ఏఎంసి వైస్ చైర్మన్ చందర్ నాయక్, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాజకీయాల్లో మళ్లీ బీఆర్ఎస్ జోరు...

# పీర్జాదిగూడలో నేడు భారీ సభ

## - పాల్గొనున్న కేటీఆర్,చామకూర మల్లారెడ్డి-

## వియవంతం చేయాలని నాయకులకు,కార్యకర్తలకు పిలుపునిచ్చిన జక్క

మేడిపల్లి,ఏప్రిల్14(ప్రజాదర్బార్) : మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడ డివిజన్ పలని గార్డెన్ లో నేడు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ సభ నిర్వహిస్తున్నట్లు మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు,స్థానిక శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి,జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులు హాజరుకానున్నారని వెల్లడించారు. పార్టీ శక్తి ప్రదర్శనగా మార్చేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని ఆరోపించారు. రైతులు, యువత, మహిళలు, ఉద్యోగ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం సరైన స్పందన చూపడంలో విఫలమైందని విమర్శించారు. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలనలో బీఆర్ఎస్ పార్టీ చేసిన పనితీరుపై ప్రజల్లో మళ్లీ విశ్వాసం పెరుగుతోందని తెలిపారు. ఇటీవల కాలంలో వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,యువ నాయకులు, సామాజిక కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. కేటీఆర్ సమక్షంలో కొంత మంది మాజి ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానించనున్నారని తెలిపారు.



# ఘనంగా అంబేద్కర్ జయంతి సంబరాలు

కరకగూడెం,ఏప్రిల్14(ప్రజాదర్బార్):మండల కేంద్రం లోని భారత రాజ్యాంగ నిర్మాత,సామాజిక సంస్కర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ అంటరానితనం,కుల వివక్షపై పోరాడుతూ, దళితులు,మహిళలు,శ్రామికుల హక్కుల కోసం కృషి చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన స్మృతులను,ఆశయాలను స్మరించుకుం టూ నివాళు లర్పించారు. అంబేద్కర్ రాజ్యాంగ సభ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా దేశ రాజ్యాంగాన్ని రూపొందించి,సమా నత్వం,స్వేచ్ఛ, న్యాయం అందించార ని,అదే విధంగా అంటరానితనం నిర్మూలనకు మహాద్ సత్యాగ్రహం ప్రారంభించారు. కొలంబియా యూనివర్సిటీ,లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి ఉన్నత విద్యనభ్యసించి, “బోధించు – సమీకరించు – పోరాడు” అనే సూత్రాన్ని



అందించా రని,కుల రహిత సమాజ స్థాపనకు, మహిళల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. ఆయన ఆలోచనలను,ఆశయాలను,జ్ఞానాన్ని స్మరించుకోవడమే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

# బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ కు ఘన నివాళులు..

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్135 జయంతి కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ చౌక్ లో నిర్వహించిన వేడుకల్లో మాజీ మంత్రి జోగు రామన్న పాల్గొన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగామాజీ మంత్రి మాట్లాడుతూ, అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రకారమే ప్రతి ఒక్కరికి సమాన ఫలాలను అందుకోగలుగుతున్నమ్మన్నారు .ప్రపంచ దేశాలలో సైతం అంబేద్కర్ కు ఘన నివాళు లు అందించడం జరుగుతుందన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క 125 అడుగుల అంబేద్కర్ భారీ విగ్రహాన్ని నివాళులు అర్పించకుండా సంకెళ్లతో బంధించడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.. అంబేద్కర్ గారు సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు దేశానికి చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలోని



అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అంబేద్కర్ చూపిన మార్గం నేటికీ ప్రాసంగికమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశా సాధనలో గత ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో దళిత అభ్యున్నతికి పాటుపడిందన్నారు ఉన్నతమైన విద్యా విధానంతో పాటు దళిత కుటుంబాలు ఆర్థికంగా ముందుకు పోయేలా దళిత బస్తీ దళిత బంధు కార్యక్రమాలను కూడా అమలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అలాల్ అజయ్, ఇజ్జగిరి నారాయణ, యూనిస్ అక్బాని, గంద్రత్ రమేష్,మెట్టు ప్రహ్లాద్, సాజితోద్దీన్, అత్రం వెంకటేష్ , సలీమ్ ,సేవ్వా జేగదీష్, ధమ్మా పాల్,బట్టు సతీష్,స్వరూప రాని, కరుణ, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నాగారం ప్రజాదర్బార్: (ఏప్రిల్ 14)మండల పరిధిలోని పసునూరు ఈటూరు మామిడిపల్లి గ్రామాలలో ఐకెపి, పస్తాల గ్రామంలో ఎఫ్ఎసిఎస్ దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచులు సోమవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారుల చేతుల్లో పోసి మోసపోవద్దని అన్నారు. రైతు పండించిన ప్రతి దాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు ధాన్యం విక్రయాలలో నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందుకోవాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. సర్పంచ్ అంబటి శ్రీను ఈటూరు గ్రామ సర్పంచ్ వంగూరు దామోదర్ పసునూరు వివోఏ స్వరూప ఈటూరు వివోఏ వీరబోయిన ఉమా కార్యదర్శి వీరబోయిన శ్రీలత మామిడిపల్లి సంఘ బంధం అధ్యక్షురాలు కనుక ఉమారాణి, వివోఏ కక్కిరేణి కళ్యాణి, ఎఫ్ఎసిఎస్ సీఈవో యాదగిరి, ఎంఎసిఎస్ అధ్యక్షులు కడారి వీరస్వామి ఏఈఓ సాయిరాజ్, శ్రీను,పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల సంఘ బంధం లీడర్లు, ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు నాయకులు రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

చౌటుప్పల్ ఏప్రిల్ 14 (ప్రజా దర్బార్ ) చౌటుప్పల్ మున్సిపాలిటీ లో ఉన్న మల్లికార్జున ఒలంపియాడ్ స్కూల్లో ఈరోజు గ్రాడ్యువేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ విచ్చేసి చిన్న పిల్లలకు సర్టిఫికెట్లు వారి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం చైర్మన్ పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు మరియు చిన్నతరం నుండి విద్యని నిరంతరం అభ్యసించే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అందుకుంటారని చిన్నపిల్లలని క్రమశిక్షణ ఉన్నత విలువలతో కూడిన విద్యని అందించడం ద్వారా సమాజంలో ఉన్నత పదవులలో ఉండి సమాజానికి సేవ చేస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్ ఎంఈఓ గురువారావ్ మరియు మల్లికార్జున హై స్కూల్ చైర్మన్ మారపల్లి మల్లారెడ్డి డైరెక్టర్లు భీమిడి ధరణి మారెపల్లి తేజస్విని ప్రిన్సిపాల్ కన్నయ్య మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అసమానతలపై అక్షర యుద్ధం చేసిన యోధుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్



మునుగోడు ఏప్రిల్ 14 (ప్రజా దర్బార్ ) భారత రాజ్యాంగ నిర్మాత, సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని చీకటిమామిడి గ్రామపంచాయతీ కార్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చీకటిమామిడి గ్రామ సర్పంచ్ జీడి మల్ల సైదులు మాట్లాడుతూ బ్రిటిష్ నియంత నిరంకుశ పాలన నుండి విముక్తి పొంది స్వాతంత్రం సాధించి ఊపిరి పీల్చుకున్న భారతదేశానికి తన మేధో మదనంతో దిశా నిర్దేశం చేసిన మహోనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్.. దేశంలో నివసించే సబ్బండ వర్గాల భవిష్యత్తు ఎలా ఉంటే బాగుంటుందో ఆనాడే ప్రణాళికలు రచించి స్వేచ్ఛ వాయువులు ప్రసాదించిన యోగి... దేశంలో నివసించే ప్రతి ఒక్కరికి కుల, మత, పేద, ధనిక, తరతమ లింగ బేధాలు లేకుండా సమసమానత్వ భావాన్ని ప్రసాదించి తద్వారా సమసమాజ నిర్మాణం వైపు మల్లేలా చేసాడు. ఆనాడు ఎంతో దూర దృష్టితో ఆలోచించి ఆయన రచించిన రాజ్యాంగమే ప్రతి భారతీయునికి శిరోధార్యంగా మారింది.. వాటి ఫలితాలే ఈరోజు గిరిజన మహిళా భారత రాష్ట్రపతి పదవిని బీసీ బిడ్డ భారత ప్రధాని పదవిని అధిరోహించడం, ప్రతి భారతీయునికి దక్కాల్సిన హక్కులు ప్రతి భారతీయుడు నిర్వహించాల్సిన విధులను, ప్రభుత్వాలు పౌరులకు చేయాల్సిన బాధ్యతలను ఆనాడే క్రోడీకరించి భారత దేశ నూతన ప్రజాస్వామ్యానికి పునాది వేసిన యోధుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిత, ఉపసర్పంచ్ పొలగోని అంజయ్య గౌడ్, వార్డు మెంబర్లు చింతల లోకేష్, జీడిమెట్ల జయసుధ దేవరాజు, బోయపల్లి కృష్ణయ్య, ఏరుకొండ భాగ్యలక్ష్మి నగేష్, పాంపాటి విజయకుమార్, ఒగ్గు శేఖర్, శిరస్సు మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# అన్నం గంజి లో పోషక గుణాలు చాలా



జగిత్యాల, ఏప్రిల్14,(ప్రజాదర్భార్)అన్నం ఉడికించిన తర్వాత గంజి నీటిని పారబోస్తున్నారా అయితే ఇకపై అలా చేయకండి. గంజిలో వున్న ఉపయోగాలు తెలిస్తే.. అలా ఆ నీటి పారబోయరు. ఆ గంజి నీటిలో కాస్త ఉప్పు కాస్త నీటిని చేర్చి తాగితే శక్తి లభిస్తుంది. ఇంకా డీహైడ్రేషన్ నుంచి తప్పించుకోవచ్చు. చిన్నపిల్లలు, వృద్ధులకు ఈ నీటిని ఇవ్వడం ఎంతో మంచిది. శారీరక ఎదుగుదలలేని పిల్లలకు గంజినీళ్లు తాగిస్తే మంచిది. గంజి రుచిగా ఉండాలంటే కొద్ది గా ఉప్పు కొద్ది గా పెప్పర్ కలిపి పిల్లలకి ఇసై సూప్ లాగా రుచికరంగా ఉంటుంది. పాలు తాగనని మారం చేసే పసిపిల్లలకు గంజనీళ్లను అలవాటు చేయాలి. దీంతో వారికి కావాల్సిన ఆహారం సరిగ్గా అంది శక్తి లభిస్తుంది. చర్మంపై దురద, మంట లాంటి సమస్యలు ఎదురైతే ఆ ప్రదేశంలో కొద్దిగా గంజి నీటిని పోసి సున్నితంగా మర్దన చేయాలి. దీంతో ఎలాంటి దురద ఉండదు. విటమిన్ల లోపం ఉన్నవాళ్లు గంజిని తాగితే సరిపోతుంది. ఇందులో విటమిన్ బి పుష్కలంగా ఉంటుంది. శరీరానికి అవసరమయ్యే పోషణ గంజి ద్వారా లభిస్తుందని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు.

## నాగులవంచ గ్రామంలో

# అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు...

ప్రజా దర్బార్ చింతకాని ఏప్రిల్ 14....(ప్రతినిధి) చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకుని అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ మరియు ఫిలాసఫర్ చేకూరి రమేష్ మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కంచర్ల కొండలరావు ముఖ్య అతిథిగా రావడం జరిగింది అంతేకాకుండా గ్రామ సర్పంచ్ నారా గాని రాంబాయి మత్కేపల్లి మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు రౌతు అప్పారావు, మునుకుంట్ల సుబ్బారావు బిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కోలేటి నాగేశ్వరరావు, చింతకాని మండల బిజెపి అధ్యక్షులు కొండా గోపి, మధిర మండల స్వేరో అధ్యక్షులు సోమపొంగు శ్యాంసుందర్ రావు, పాత్రికేయులు చావా అరుణ్ కుమార్ ,అంబటి శాంతయ్య ( రిటైర్డ్ టీచర్ ) కాంగ్రెస్ నాయకులు సిలువేరు సైదులు, నాగులువంచ గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాము ఏసు మరియు మాజీ ఎంపీటీసీ సభ్యులు పాము మరియమ్మ నాయకులు నార గాని శ్రీనివాసరావు మరియు వార్డు నెంబర్లు అన్నే పోగు రవి శెట్టి పోగు నరేష్ గురజాల జయకుమార్ గంధం ఇందిరా మరియు గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు యూత్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది పాల్గొనడం జరిగింది.




## డా. బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.



జహీరాబాద్ ఏప్రిల్ 14 (ప్రజాదర్బార్) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం నాడు పట్టణంలో అంబేద్కర్ సంఘాల ఆహ్వానం మేరకు అంబేద్కర్ జయంతి భాగంగా నిర్వహించిన వేడుకల్లో జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు పాల్గొనీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి భారతీయుడికి సమాన హక్కులు కల్పించే గొప్ప గ్రంథమని కొనియాడారు. గొప్ప మహనీయత అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం సమానత్వం సాధించేందుకు అందరం కలిసి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నామ రవికిరణ్, డిఆర్ యు సి సి మెంబర్ షేక్ ఫరీద్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, కౌన్సిలర్లు అబ్దుల్లా, గౌస్ గౌరీ, జాకీర్ మహిపాల్, దీపక్, విశ్వేశ్వర్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, లక్ష్మీకాంత్, నాయకులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

## చెప్యాల గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

కొడిమ్యాల /జగిత్యాల/ ఏప్రిల్ 14 (ప్రజాదర్బార్) జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ ఊట్కూరు శ్రీలత రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో, అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు కనకుంట్ల అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ హాజరయ్యారు.
కార్యక్రమంలో గ్రామ మహిళలు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొని ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ మరియు పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను అందరూ స్ఫూర్తిగా తీసుకుని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సుంకే రవిశంకర్ మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని, ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే సమాజంలోని అన్ని వర్గాలకు హక్కులు, రిజర్వేషన్లు లభించాయని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో విద్య, సంక్షేమ రంగాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, అంబేద్కర్ ఆలోచనలతోనే రాష్ట్రం పురోగతి సాధించిందని పేర్కొన్నారు.

# - చౌదరిగూడలోని వివిధ గ్రామలలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



చౌదరిగూడ ఏప్రిల్ 14 (ప్రజాదర్బార్):- జిల్లెడ్ చౌదరిగూడ మండల పరిధిలోని వివిధ గ్రామాలు. రావిర్యాల. చౌదర్ గూడ. తుమ్మలపల్లి. చెగిరెడ్డి గణపురం. పెద్ద ఎల్కిచర్ల. గ్రామాలలో డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమానత్వం స్వేచ్ఛ న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు సందేశాన్ని మన జీవన విధానంగా మార్చుకొని అంబేద్కర్ ఆశయాలను అను సరించి సమాన హక్కులు, సమాజంలో న్యాయం, అభివృద్ధి కోసం మనమందరం కలిసి ముందుకు సాగలని సాటి చెప్పిన బిఆర్ అంబేద్కర్ కు పూలమాలలు వేసి జై భీమ్ నినాదాలతో జయంతిని ఘనంగా నిర్వహించారు.

-- రావిర్యాల

రావిర్యాల గ్రామంలో గ్రామ సర్పంచి ధీమ నీలయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి కార్యక్రమాల నిర్వహించారు. గ్రామ సర్పంచ్. భాస్కర్.అనంతయ్య. రాజు. శీను.మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం రాసినందు వల్లనే మనం అన్ని విధాలుగా స్వేచ్ఛగా బతుకుతున్నామని మనిషికి చదువు చాలా అవసరమని రాజ్యాంగ ఆశయాలు కొనసాగించాలని అన్నారు.మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.రాజ్యాంగం వళ్ళనే మేము ఈ స్థాయిలో ఉన్నామని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు వార్డు మెంబర్లు పెద్దలు యువ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

-- చౌదరిగూడ

జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఆఫీజ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఫోటోకి పూలమాల వేసి నివాళులర్పించి. నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణం కోసం మనమంతా కట్టుబడి పనిచేయాలని సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీటీసీ సత్యప్రమోద్ రావు, పద్మరం రాములు, మనయ్య, సర్పంచులు. విజయలక్ష్మి దామోదర్ రెడ్డి, అక్రమ్. మాజీ సర్పంచ్ బాబు రావు. డిప్యూటీ సర్పంచులు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

-- పెద్ద ఎల్కిచర్ల

పెద్ద ఎల్కిచర్ల గ్రామలో సర్పంచ్ సోని శేఖర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను గ్రామపంచాయతీ ఆవరణలో బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. సోనిశేఖర్ మాట్లాడుతూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలని ఆయన రచించిన రాజ్యాంగం పరంగా మనకు అన్ని విధాలుగా ముందుకు సాగాలని సూచించారు. ఇందులో భాగంగా గ్రామ ఉప సర్పంచ్ గుడిసె బాలరాజ్. వార్డు సభ్యులు. మహిళా సంఘాల అధ్యక్షురాలు. స్కూల్ చైర్మన్లు. ఆశా వర్కర్లు. మరియు గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

## ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



మెదక్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14: (ప్రజా దర్బార్)బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నా రు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా కేంద్రంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాందాస్ చౌరస్తాలో నిర్వహించగా, కలెక్టర్ ప్రతిమా సింగ్ , ఎస్పీడీ.వి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాలవేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, షెడ్యూల్ కులముల మార్గదర్శకులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రపంచంలో చిన్న చిన్న దేశాలు సాధించని స్వేచ్ఛ భారతదేశం సాధించిందంటే అది డాక్టర్ అంబేద్కర్ కృషి అన్నారు. అన్నిదేశాలనుండి స్వీకరించిన అంశాలతో రాజ్యాంగం రూపొందించడం జరిగిందని, మేధావుల ఆలోచనల వలననే మనం ఈ రోజు ప్రజాస్వామ్యంతో స్వేచ్ఛ, స్వతంత్ర్యాన్ని అనుభవిస్తూ ఆనందంగా జీవిస్తున్నామన్నారు. ఉన్నత భావాలతో రచించిన రచనలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకొని, జీవితాలను ప్రభావితం చేశాయన్నారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజ్యాంగం స్వేచ్ఛను,సమానత్వాన్ని ప్రసాదించిందని, సమాజంలో ప్రజలందరూ ఆనందంగా జీవించేందుకు రాజ్యాంగం దోహదపడిందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి,ఎస్సీ కార్పొరేషన్ అధికారి డిఆర్డిఓ శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఎఫ్ ఓ జో.జి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, అంబేద్కర్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు ఆకుల పెంటయ్య, కమిటీ చైర్మన్ దుబాషి సంజీవ్ , వైస్ చైర్మన్ గరుగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, కార్యదర్శి నాగరాజు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి



తిర్యాణి, ప్రజా దర్బార్ 14మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు సార రమేష్ గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహనీయుడని పేర్కొన్నారు. సమానత్వం, విద్య, న్యాయం కోసం ఆయన చేసిన సేవలు అపారమనన్నారు. ఏప్రిల్ 14, 1891న జన్మించిన అంబేద్కర్‌ను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసి రిజర్వేషన్ల ద్వారా వారికి న్యాయం సాధించారని పేర్కొన్నారు. ఎన్నో అవమానాలను ఎదుర్కొని ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన అంబేద్కర్ భారతదేశంలో పుట్టడం గర్వకారణమనన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మడవి సీతారామ్, పులి వెంకటేష్, రంగు అరుణ్‌కుమార్, బాస్కర్, గోపాల్, రాజేష్, తిరుపతి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు,

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్,14, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రగతి నగర్ మరియు సాయి నగర్ ప్రాంతాల్లో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ సమానత్వానికి ప్రతీక. ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయంగా ఉండాలి. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి”అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు యువజన నాయకులు పాల్గొన్నారు,



## అంబేద్కర్ కు ఆదర్శంగా మారిన రాధాకృష్ణ ఫ్యామిలీ



మిర్యాలగూడ,ఏప్రిల్14(ప్రజాదర్బార్)అంబేద్కర్ భావజాలంతో సమాజాన్ని విప్లవకరించాలంటే --- మొదట మన ఇల్లు మారాలి.ఆయన కలలు కన్న స్వేచ్ఛా సమానత్వపు సుందర ప్రపంచంలోకి ఈ భారత జాతిని నడిపించాలంటే --- మొదటి అడుగు వీధి కూడళ్ళ నుంచి కాదు, మన గుండె లోపలి నుంచి పడాలి!సిద్ధాంతాలు మైకుల్లో మోగితే చాలదు --- అవి మన ఇళ్ళ గోడల్లో ప్రతిధ్వనించాలి, మన పిల్లల మనసుల్లో వేళ్ళూనుకోవాలి!అందుకే ఈ సంవత్సరం మా ఇంట్లో ఒక చిన్న మార్పు మొదలైంది కుటుంబ సమేతంగా, పిల్లలతో, పెద్దలతో కలిసి అంబేద్కర్ జయంతిని ఒక పండగలా జరుపుకున్నాం!ముందు తరాలకు నిజమైన అంబేద్కర్‌ని పరిచయం చేయడం --- ఇదే మన బాధ్యత, ఇదే మన నివాళి.ఇది ఒక చిన్న ప్రయత్నం...కానీ మహా మార్పుకు తొలి అడుగుమీరూ మీ ఇంట్లో మొదలుపెట్టండి భారతదేశము మారుతుంది.

## అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రిక, కరపత్రాలను విడుదల చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్



మహబూబ్నగర్ రూరల్, ఏప్రిల్ 14(ప్రజాదర్బార్): అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మంగళవారం తమ కార్యాలయంలోని తమ చాంబర్ లో పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. జిల్లా అగ్నిమాపక అధికారి అగ్నిమాపక యంత్రాన్ని వినియో గించే విధానాన్ని అదనపు కలెక్టర్కు ప్రదర్శించి చూపించారు.

## అంబేద్కర్ బ్యానర్ను చించివేసిన గుర్తు తెలియని వ్యక్తులు

రాజోలి మండలం, ఏప్రిల్ 14 ప్రజా దర్బార్: మండల కేంద్రమైన రాజోలిలోని.. కొత్త రాజోలి లో అంబేద్కర్ జయంతి సందర్భంగా.. సబ్ స్టేషన్ ఎదురుగా సోమవారం బ్యానర్ ను ఏర్పాటు చేయనైనది. అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బ్యానర్ను చించి వేయడం జరిగింది. ఈ విషయంపై దళిత సంఘాలు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు. రాజ్యాంగ నిర్మాతను అవమానించిన వారిని గుర్తించి ,కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిందితులను అరెస్ట్ చేయకుంటే భారీ ఎత్తున ధర్నా చేస్తామంటూ హెచ్చరించడం జరిగింది. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై కే గోకారి కి ఫిర్యాదు చేయనైనది .ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేకల ఎల్లయ్య కాక,

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్, 14, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేకల ఎల్లయ్య కాక అన్నారు అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని గాంధీనగర్ నంద నగర్ లోని చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ సృష్టికర్త మహా మేధావి అంటరానితనాన్ని నిర్మూలించి సమానత్వాన్ని చాటిచెప్పిన గొప్ప సంఘసంస్కర్త మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సందీప్ దాస్ రాజేష్ అరుణ్ చిన్న నవీన్ భరత్ బాబు తదితరులు పాల్గొన్నారు,



# సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు దేశగాని నర్సయ్య

నాగారం ప్రజాదర్బార్ (ఏప్రిల్ 14)సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బిజెపి పార్టీ సూర్యాపేట జిల్లా కౌన్సిల్ సభ్యులు దేశగాని నర్సయ్య అన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను మంగళవారం లక్ష్మాపురం గ్రామంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకల్పన, అంటరానితనం నిర్మూలన, దళితుల హక్కుల కోసం పోరాటం, మహిళా సాధికారత, విద్యాభివృద్ధి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు, కార్మిక చట్టం లాంటి అనేక సంస్కరణలు భారతదేశంలో చేశారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శాగంటి సత్తయ్య



బూత్ అధ్యక్షులు ౬ వార్డు సభ్యులు శాగంటి వీరభద్రయ్య వార్డు సభ్యులు సుంకరి భద్రమ్మ సుంకరి లింగయ్య గ్రామ పెద్దలు గెండల రాములు పందిరి వీరసోములు,శాగంటి మల్లయ్య దేశగాని నాగయ్య శాగంటి అంజయ్య గెండల ఉప్పలయ్య పందిరి సైదులు శాగంటి వెంకన్న శాగంటి శ్రీను శాగంటి యాకయ్య శాగంటి ప్రవీణ్ శాగంటి సోమశేఖర్ రాజబోయిన చంద్రమ్మ శాగంటి అంజమ్మ శాగంటి లక్ష్మమ్మ దేశగాని రేణుక పందిరి ఉమ గెండల శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేసిన చింతకాని పోలీసులు.

చింతకాని ప్రజా దర్బార్ ఏప్రిల్ 14....(ప్రతినిధి)రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా చింతకాని పోలీస్ స్టేషన్ పరిధిలో తరచు జరిగే రోడ్డు ప్రమాద హాట్‌స్పాట్లను గుర్తించి ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు చింతకాని ఎస్సై వీరేందర్ తెలిపారు. ఖమ్మం బోనకల్ రహదారిపై వెళ్లే వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు పందిళ్లపల్లి, రామకిష్టపురం వద్ద ప్రమాద సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. ఇటీవల రోడ్డు స్పష్టంగా కనిపించే విధంగా రోడ్డు ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను తొలగించిన ఎస్సై "అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరుకోవడానికి సురక్షితమైన వాహనం నడపడం చాలా ముఖ్యమని అన్నారు. కుటుంబాలు క్షేమంగా ఉండాలని లక్ష్యంతో చేపట్టిన'అరైవ్ అలైవ్' భావనపై దృష్టి పెట్టి ముఖ్యంగా బయటకు వెళ్తున్న తమ భర్తలను, కుమారులను సురక్షితంగా వాహనం నడిపి క్షేమంగా ఇంటికి తిరిగి




రావాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చెప్పాలని అవగాహన కల్పించడంతో పాటు ఇతర శాఖలతో కలిసి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం, గుంతలను పూడ్చడం, చెత్తాచెదారాన్ని తొలగించడం వంటి దిద్దుబాటు చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు.

## అందరికీ ఆదర్శం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్..



దేవరకద్ర ఏప్రిల్ 14 ప్రజా దర్బార్ అందరికీ ఆదర్శప్రా యుడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు అన్నారు. మంగళవారం దేవరకద్ర మున్సిపాలిటీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాత గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన అడుగు జడలో ప్రతి ఒక్కరు కూడా ముందుకు నడవాలని ఆయన కోరారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకట రాములు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన బాటలో నడుద్దాం..



దేవరకద్ర ఏప్రిల్ 14 ప్రజా దర్బార్ సమాజంలో ప్రతి ఒక్కరు కూడా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన బాటలో ముందుకు నడవాలని మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు అన్నారు. మంగళవారం దేవరకద్ర మండల కేంద్రంలో మున్సిపాలిటీ అధికారులు కౌన్సిలర్లు అంబేద్కర్ జయంతి ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి అధికారులు కౌన్సిలర్లు పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది వారు అధికారులు పాల్గొన్నారు.

## నూతన చలివేంద్రం ఏర్పాటు

పజాదర్బార్, యాచారం, ఏప్రిల్ 14: యాచారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ముందు ప్రజల కోసం గ్రామ సర్పంచ్ మస్కు అనిత శరణం నూతన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ "మన గ్రామ అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలి. విద్య, పరిశుభ్రత, మరియు ఐక్యతతోనే మన గ్రామం ముందుకు వెళ్తుంది. ప్రతి ఒక్కరినీ సమానంగా చూడటం, కులం, మతం అనే భేదాలు లేకుండా కలిసి జీవించడం అంబేద్కర్ ఆశయం. మనం కూడా అదే మార్గంలో నడుస్తూ, ప్రతి ఒక్కరికీ సమాన ( తర్వాత పంచాయతీ ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు చేసిన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వసి నివాళులు అర్పించి ప్రజలు అంబేద్కర్ లాంటి జ్ఞానం పెంచుకోవాలని ఆమె తెలిపారు.

# జిల్లాలో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

### - అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త తదితర ప్రముఖులు








(ప్రజాదర్బార్/మహబూబునగర్)అంబేద్కర్ జయంతి సందర్భంగా పలువురు ప్రముఖులు జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ప్రభుత్వ విప్. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ. డి. జానకి, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, నగర మేయర్ గుమల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ఏమనాలి పాటించండి సురక్షితంగా గమ్యాన్ని చేరండి అని ప్రతిజ్ఞ చేసిన ప్రభుత్వ విప్పు ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ డి జానకి, నగర మేయర్ జి మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా రవాణా శాఖ అధికారి రఘు తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై స్థానిక సంస్థల అదనకు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సమావేశం

### ఈనెల 16వ తేదీన నిర్వహించనున్న మండల స్థాయి కార్యక్రమాలపై సమీక్ష

మహబూబునగర్ అర్బన్, ఏప్రిల్ 14(ప్రజాదర్బార్): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 16వ తేదీన నిర్వహించనున్న మండల స్థాయి కార్యక్రమాలపై స్థానిక సంస్థల మదన కలెక్టర్ మధుసూదన్ నాయక్ మంగళవారం జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలతో వెబ్‌ఎక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి, సంబంధిత అధికారులు సమగ్ర ప్రణాళికతో ఈనెల 16న మండల స్థాయిలో కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనంగా కార్యక్ర మం నిర్వహణకు సంబంధించి ప్రామాణిక కార్యాచరణ విధానాలు పై కూడా చర్చించి సూచనలు చేశారు.



# భారత రాజ్యాంగాన్ని కాపాడటమే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు ఇచ్చే నిజమైన నివాలి:సిపిఎం

ప్రజాదర్బార్,కుత్బుల్లాపూర్, ఏప్రిల్,14,సిపిఎం పార్టీ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను సిపిఎం పార్టీ షాపూర్ నగర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుత్బుల్లాపూర్ మండల సెంట్రింగ్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో శ్రీనివాస నగర్ బస్ స్టాప్ లో అంబేద్కర్ జయంతి సందర్భంగా పిల్లలకి నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ప్రాథమిక హక్కులు హరించబడుతున్నాయని ప్రశ్నించే మేధావులను పాలకులు అణిచివేస్తున్నారని అంబేద్కర్ సమీకరించు బోధించు పోరాడు అనే నినాదాన్ని నేడు ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. దేశంలో కుల అసమానతలు మతాల మధ్య ఘర్షణ లు నేటికీ కొనసాగు ఉన్నాయని మహిళల హక్కులు కాలరాయపడుతున్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అనేక హక్కులు నేడు హరించబడుతున్నాయని హక్కుల సాధన కోసం నేటి తరం నడుం బిగించాలని అన్నారు రాజ్యాంగం ద్వారా సంక్రమించబడిన విద్య వైద్యం ఉపాధి అవకాశాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఎం మండల నాయకులు ఈ దేవదానం నర్సింలు దుర్గా నాయక్ వీరేష్ కే శీను మధు చంద్రకాంత్ మారుతి. శ్రీశైలం కనకయ్య జగన్ దిగంబర్ సిద్దు తదితరులు పాల్గొన్నారు,



## అంబేద్కర్ ఆశయాలను లక్ష్యంగా తీసుకుని

# సమాజ అభివృద్ధికి కృషి చేయాలి



### ప్రభుత్వ విప్, మహబూబునగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబునగర్ బ్యూరో, ఏప్రిల్ 14( ప్రజాద ర్బార్): అంబేద్కర్ ఆశయాలను లక్ష్యంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో బస్టాండ్ సమీపంలోని చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి, జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నగరంలోని అంబేద్కర్ కళాభవన్ లో నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకాలని, వాటిని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. భారతదేశం అఖండంగా, ఐక్యంగా, శాంతియుతంగా ముందుకు సాగడానికి అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు.

రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించిందని తెలిపారు. " బోధించు, సమీకరించు, పోరాడు" అనే అంబేద్కర్ సూత్రాన్ని ప్రస్తావిస్తూ, సమాజంలో విద్యా ప్రాధాన్యాన్ని పెంపొందించడం అత్యంత అవసరమని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు , వసతి గృహాలు, అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి జరుగుతోందని వివరించారు. ప్రతి కాలనీ, గ్రామంలో గ్రంథాలయాలు, తడి సెంటర్లు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు చదువుకునే అనుకూల వాతావరణం కల్పిస్తామని తెలిపారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను వినియోగంలోకి తీసుకువచ్చి వాటిని విద్యా కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ చర్యల ద్వారా యువతలో చదువుపై ఆసక్తి పెరిగి, సమాజంలో అవగాహన పెరుగుతుందని అన్నారు. సమాజంలో న్యాయం సమానత్వం అత్యంత కీలకమని, ఎలాంటి సమస్యలు వచ్చినా చర్చల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ప్రతి పౌరుడు తన బాధ్యతలను గుర్తించుకొని సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత శక్తివంతమైన సాధనమని, ప్రజలు తమ ఓటును సమర్థవంతంగా వినియోగించుకోవాలని అన్నారు. కులం, మతం, డబ్బు వంటి అంశాల కంటే అభివృద్ధి, సేవ భావం, నిష్పక్షపాత నాయకత్వాన్ని చూసి ఓటు వేయాలని అన్నారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించే నాయకత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా సమాజం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.

చిన్న వ్యాపారా లను ప్రోత్సహించాలని, తద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, ప్రభుత్వ పథకాల ద్వారా యువత, మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాల ని కోరారు. బ్యాంకింగ్ సదుపాయాలు, రుణాలు, ఇతర సహాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. సమాజ అభివృద్ధికి విద్య, ఐక్యత, న్యాయం, సరైన నాయకత్వం అత్యంత అవసరమని, ఈ నాలుగు మూల స్తంభాలపై ఆధారపడి దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. అంబేద్కర్ ఆశయా లను ఆచరిస్తూ ప్రతి ఒక్కరు సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ దేశానికి రాజ్యాంగం అందించడమే కాకుండా, బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు, సమానత్వం, ఓటు హక్కు కల్పించిన గొప్ప నాయకుడు, సంఘసంస్కర్త అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించు కుంటూ, ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆయన జీవిత చరిత్ర చదవాలని, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక కులానికో, వర్గానికో నాయకుడు కాదని, ఆయన భారతదేశపు అన్ని వర్గాల వారికి సమాన హక్కులను కల్పించిన నాయకుడని అన్నారు. ముఖ్యంగా అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీ యుడు అని కొనియాడారు. జిల్లా ఎస్పీ డి జానకి మాట్లాడుతూ విద్యార్థులు అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శం గా తీసుకుని చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. అంతకుముందు దళిత, కుల, విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ సామాజిక సమా నతలు, అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సామాజిక విప్లవ కారుడని పేర్కొన్నా రు. కుల రహిత సమసమాజ నిర్మాణం కోసం ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, నగర మేయర్ గుమ్మాల మమతా శ్రీనివాస్, మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని సునీత, ఆర్డిఓ నవీన్, కుల సంఘాల నాయకులు కంచి లక్ష్మణ్, బోయపల్లి నరసింహులు, ఎం బాలయ్య, మల్లెపోగు శ్రీనివాస్, జిల్లా అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి







లక్ష్మణ చంద, ఏప్రిల్ 14( ప్రజా దర్బార్ ) లక్ష్మణ చందా మండలం లోని లక్ష్మణ చంద, కనకాపూర్, చింతల్ చంద, వడ్యాల్, బాబాపూర్, నర్సాపూర్, డబ్ల్యా గ్రామాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ సభ్యులు ప్రజా ప్రతినిధులు ముందస్తుగా ఆ ఉన్నటువంటి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసినారు. వేసిన అనంతరం అక్కడే ఉన్నా జెండా ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తాను చేసిన దేశము యొక్క మంచితనాన్ని ప్రజా ప్రతినిధులు సంఘ సభ్యులు మాట్లాడడం జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఎందుకు జరుపుకుంటాం ఆ మహనీయుడు గుర్తుగా తన యొక్క జన్మదిన సందర్భంగా ఏప్రిల్ 14 బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని జరుపుకుంటారు. దళితుల, వెనుకబడిన వర్గా కులాల గొప్ప నాయకుడు,. అంటరానితనం న నిర్మూలనకు సామాజిక సామాజిక న్యాయానికి తన జీవితాన్ని అంకితం చేశారు. దీని గురించి నేర్చుకుని నిర్వహించండి, అనే ఆయన ఇప్పటికి సందేశం ఇప్పటికీ మనకు స్ఫూర్తినిస్తూనే ఉంది ఆయన కృషివల్లే,. భారత రాజ్యాంగంలో ఉన్న ప్రతి ఒక్కరికి హక్కులు లభిస్తున్నాయి. ఆయనను స్మరించుకోవడం ఆయన ఆలోచనలను ఆచారములు పెట్టడమే. ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లు. అలాగే 18 సంవత్సరాల యువతి యువకులకు ఓటు హక్కు కల్పించడం అదేవిధంగా ప్రతి వర్గాలకు అనుకూలంగా రాజ్యాంగాన్ని రాసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రజా ప్రతినిధులు వివరించడం జరిగింది,. ఈ వండర్ లోని పలు గ్రామాల్లో సంఘ సభ్యులు అదేవిధంగా పార్టీలకు అతీతంగా వచ్చిన ప్రజాప్రతినిధులు. అదేవిధంగా నర్సాపూర్ డబ్ల్యా గ్రామంలో పెద్ద ఎత్తున అందరూ కలిసి అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయడం జరిగింది ఈ విజయవంతములో పాల్గొన్న వారు గ్రామ సర్పంచ్ రేణు మల్లేష్ ఉప రోజా నరేష్ మాజీ సర్పంచులు ఉప సర్పంచులు గ్రామ సెక్రెటరీ సాయి ప్రసాద్ గ్రామ కారోబా నర్యయ్య ..వార్ సభ్యులు అంబేద్కర్ యూత్ సభ్యులు గ్రామస్తులు ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం అన్నదానాలు జరిపించడం జరిగింది.